www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211


హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం

సంపుటి : 03 సంచిక : 357 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com సోమవారం 06 - 04 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool


# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ
- ఏప్రిల్ 6 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం
- 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు
- అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యం
- ప్రజల భాగస్వామ్యంతో కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే ధ్యేయం




రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. 100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. - మిగతా 2 లో

# అల్లూరి జిల్లాలో భూకంపం..



- అర్ధరాత్రి పరుగులు తీసిన జనం
- రిక్టర్ స్కేల్‌పై 4.4గా నమోదైన భూకంప తీవ్రత
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- పాడేరు, అరకులోయ సహా పలు మండలాల్లో కంపించిన భూమి
- ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం

**అల్లూరి :**
అల్లూరి సీతారామరాజు జిల్లాలో భూప్రకంపనలు సంభవించాయి. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో భూమి కంపించడంతో నిద్రలో ఉన్న ప్రజలు - మిగతా 2 లో


2 లో

## టెన్త్ విద్యార్థులకు 6 మార్కులు ఉచితం!

- ఆ రెండు సబ్జెక్టుల్లో 6 మార్కులు ఉచితం!
- హిందీలో 2, ఇంగ్లీష్‌లో 4 మార్కులు కలపాలని విద్యాశాఖ కీలక నిర్ణయం
- ప్రశ్నపత్రాల్లో దొర్లిన తప్పుల వల్లే ఈ అవకాశం
- ఏ సమాధానం రాసినా మార్కులు వేయాలని ఆదేశాలు

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది
- టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం



**బంగాల్ :**
బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు S.I.R., C.A.A.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు. - మిగతా 2 లో

## సినీ ఫక్కీలో తమ పైలట్ ను కాపాడుకున్న అమెరికా

- ఇరాన్‌లో కూలిన అమెరికా యుద్ధ విమానం.. పైలట్ గల్లంతు
- పైలట్‌ను పట్టుకునేందుకు ఇరాన్ దళాల తీవ్ర గాలింపు
- తప్పుడు సమాచారంతో ఇరాన్‌ను పక్కదారి పట్టించిన సీఐఏ
- నేవీ సీల్స్ రంగ ప్రవేశం.. సాహసోపేతంగా అధికారిని రక్షించిన అమెరికా
- ఈ ఆపరేషన్‌లో దజన్ల కొద్దీ అమెరికా విమానాలు, దళాలు పాల్గొన్న వైనం


2 లో

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్

- 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక
- జీడిమెట్ల గాజులరామారంలో 100 ఎకరాల్లో భారీ బస్ టెర్మినల్
- అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరుగా టెర్మినల్స్ నిర్మాణం
- ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రూపకల్పన
- ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక డిపో, చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు
- టీజీఎస్ఆర్టీసీకి భూమి కేటాయించిన మేడ్చల్ జిల్లా యంత్రాంగం


2 లో


2 లో

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

- అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ
- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?


2 లో

- తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!
- కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు పెట్టే యోచన
- ఈ నెల 25న పార్టీ ఆవిర్భావం.. జయశంకర్ సిద్ధాంతాలే స్ఫూర్తి
- జెండాలో గులాబీ రంగు ఉండదు.. కాంగ్రెస్‌తోనే ప్రధాన పోరు అన్న కవిత
- మహిళా రిజర్వేషన్ వస్తే సిద్దిపేట లేదా గజ్వేల్ నుంచి పోటీ చేసే అవకాశం

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు

- శంకుస్థాపన చేసిన సీజేఐ
- రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం
- ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్
- హైకోర్టు బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం




**హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ - మిగతా 2 లో

# సంపాదకీయం

## దిక్కుతోచని ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు ఆ ప్రసంగం చేయకపోతేనే బాగుండేది. పొద్దున్న లేచినదగ్గరనుంచి పొద్దుపోయేవరకూ ఆయన ఏదేదో మాట్లాడేవారు, మీడియా నచ్చింది రాసుకొనేది, ఎవరు మెచ్చింది వాళ్ళు నమ్మేవాళ్ళు. మార్కెట్లు కిందిమీదా పడుతూండేవి. ఎప్పుడైతే ఆయన యుద్ధం గురించి శ్వేతసౌధంలో ప్రత్యేక ప్రసంగం చేయబోతున్నారని తెలిసిందో, అప్పటినుంచీ ప్రపంచానికి కొత్త టెన్షన్ ఆరంభమైంది. ఆయన ఎన్నడూ చెప్పింది చేయడన్నది నిజమే కానీ, యుద్ధంపై ఈ కీలకసందేశంతో అమెరికా విధానం స్పష్టమైపోతుందని ప్రపంచం నమ్మడంతోనే చిక్కు వచ్చిపడింది. ఇంతకూ ట్రంప్ తన పందొమ్మిది నిముషాల ప్రసంగంలో ఏం చెప్పారు, ఏం తేల్చారు? ఆ బుర్రలో ఎంత గందరగోళం ఉన్నదో లోకానికి మరింత స్పష్టమైంది తప్ప, యుద్ధం ఎప్పుడు, ఎలా ముగుస్తుందో, ఈ ఉత్పాతంనుంచి ప్రపంచం ఎన్నటికి బయటపడుతుందో ఎవరికీ అర్థంకాలేదు. అవే ఊకదంపుడు మాటలు, చర్విత చర్వణాలు, స్వభుజతాడనాలు. టీవీ ముందు కూచొని, ప్రసంగాన్ని విన్నవారు కొత్త పదజాలం దట్టించిన ఆ పాత గొప్పల్ని మళ్ళీ విని భరించలేకపోయి ఉంటారు. స్పష్టత, దిశ లేని ఆ ప్రసంగం ఒక విషయాన్ని మాత్రం తెలియచెప్పింది. పూర్తిగా యుద్ధంలో మునిగిన డోనాల్డ్ ట్రంప్ కాలువెనక్కుతీసుకొనే మార్గం లేక మల్లగుల్లాలు పడుతున్నారని. ప్రసంగిస్తున్న సమయంలో ఆయన వెలిబుచ్చిన హావభావాల ఆధారంగా సాగిన విశ్లేషణలు సైతం ఆయన ఆత్మవిశ్వాసం నీరుగారిందన్నాయి. తన లక్ష్యాలు నెరవేరాయని అంటూనే మరో రెండు మూడువారాలపాటు యుద్ధం మరింత తీవ్రతరం చేయబోతున్నట్టుగా ఆయన చేసిన వ్యాఖ్యలు అమెరికా వ్యూహంమీద కొత్త ప్రశ్నలు లేవనెత్తాయి. కొత్త లక్ష్యాలమీద, సైన్యం ప్రత్యక్షప్రవేశం సహా సరికొత్తదారుల్లో ఇరాన్‌ను తీవ్రంగా మొత్తేయాలని ఆయన అనుకుంటున్నట్టు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో అమలు, ఒనగూరే నష్టంమీద ఆయనకు అనుమానాలున్నాయి. మరోమారు, ఈ ప్రసంగంలోనూ ఆయన అమెరికా మిత్రదేశాలను, మరీ ముఖ్యంగా నాటోను ఆడిపోసుకున్నాడు, అవమానించాడు. తనతో కలిసిరాని, తనకు ఇక అవసరం లేని నాటోతో పూర్తి కటీఫ్ అన్నరీతిలో వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ప్రసంగం ఎవరికి అర్థమైనా, కాకున్నా మార్కెట్‌ను మాత్రం మాయచేయలేకపోయింది. ప్రసంగం ముగిసిన వెంటనే అమెరికా మార్కెట్ ఇంకా చతికిలబడింది. ట్రంప్ తన ప్రసంగంలో, అమెరికన్లకు తనపై ఉన్న విశ్వాసం కంటే, ఇన్వెస్టర్లకు ఉన్న నమ్మకం గురించి మాట్లాడి, అదే తన యుద్ధానికి విస్తృతామోదంగా చెప్పుకున్న కొద్దిసేపట్లోనే మార్కెట్ పడిపోయింది. యుద్ధం ముగింపు, హార్మూజ్ విముక్తి ఇత్యాది విషయాల్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలగలేదని అర్థం. లరోజులుగా నిలిచిపోరాడుతున్న ఇరాన్ ఒకపక్క, ఇంటిపోరు మరోపక్క ట్రంప్‌ను ఉక్కిరిబిక్కిరిచేస్తున్నాయి. లక్ష్యశుద్ధిలేని యుద్ధం అంటూ విపక్షాలు తప్పుబట్టడం అటుంచితే, ఈ యుద్ధాన్ని అమెరికన్లు గట్టిగా వ్యతిరేకిస్తున్నారని ఇటీవలి నిరసన ప్రదర్శనలు స్పష్టంచేస్తున్నాయి. వివిధ సర్వేల్లో కూడా అధికశాతం జనం వెంటనే దానిని నిలిపివేయాలని కోరుతున్నారు. ట్రంప్ ప్రసంగం ఆరంభం కావడంతోనే ఇజ్రాయెల్ మీద ఇరాన్ క్షిపణుల మోత ప్రారంభించింది. ఇరాన్ వెన్నువిరిచామనీ, త్రివిధబలాల తిక్క కుదర్చామని, క్షిపణుల పనిపట్టామని ఆయన ఒకపక్క చెబుతూంటే, మరోపక్క ఇరాన్ తలెగరేసింది. సత్వరమే ఒప్పందానికి రాకుంటే, రాతియుగానికి పంపేస్తానన్న ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ లక్ష్యపెట్టలేదని దాని చేతలే చెబుతున్నాయి. ఫిబ్రవరి 28న యుద్ధానికి దిగేముందు ఐదు లక్ష్యాలు ప్రకటించి, అవి కొద్దిరోజుల్లో నెరవేరడంతోనే సామాన్య ఇరానియన్లే రాజ్యాన్ని ఏలుకోవచ్చని గర్వంగా వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 1నాటి ప్రసంగంలో ఆ లక్ష్యాలన్నీ సాధించానని గట్టిగా చెప్పుకోలేకపోయారు. ఇరాన్ మీద ఎంత విరుచుకుపడుతున్నా, రెండువేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇజ్రాయెల్‌ను అది క్షిపణులతో ఎడాపెడా మోదుతూనే ఉంది. గల్ఫ్‌లో ఉన్న అమెరికా స్థావరాలను కోలుకోలేనంతగా దెబ్బతీసింది. ఇప్పుడు హౌతీల రంగప్రవేశంతో మాండెబ్ జలసంధి కూడా మూసుకుపోయి, ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింత కుదేలవుతుందన్న భయం సర్వత్రా ఉంది. అమెరికా తన పరువు పూర్తిగా పోగొట్టుకొనేంతవరకూ యుద్ధం ఆపనని ఇరాన్ చేసిన వ్యాఖ్యలో అతిశయం ఉండవచ్చుగానీ, ఆ పరిస్థితి రాకముందే తెలివిగా కాలువెనక్కు తీసుకోవాల్సిన అవసరం అమెరికాకు ఉంది.

## అల్లూరి జిల్లాలో భూకంపం..

మొదటిపేజీ తరువాయి – భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళితే.. శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో పాడేరు, హుకుంపేట, పెదబయలు, అరకులోయ మండలాల్లో సుమారు 30 సెకన్ల పాటు భూమి కంపించింది. ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.4గా నమోదైనట్లు సమాచారం. అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా భూమి కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కుటుంబసభ్యులతో కలిసి ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి చేరుకున్నారు. అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి



మొదటిపేజీ తరువాయి – భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది



మొదటిపేజీ తరువాయి – "పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు."

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి – ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

**పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్**

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.

ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.

ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.

ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.

జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.

ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

**అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం**

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

**పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే**

ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృథాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

**కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి**

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టీకల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ–నీవా, గాలేరు–నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టెన్త్ విద్యార్థులకు 6 మార్కులు ఉచితం!

మొదటిపేజీ తరువాయి – పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ తీపికబురు అందించింది. ఈ ఏడాది జరిగిన పబ్లిక్ పరీక్షల్లో కొన్ని పొరపాట్లు జరిగాయి. ప్రధానంగా హిందీ, ఆంగ్ల (ఇంగ్లీష్) సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లాయి. సిలబస్, బ్లూప్రింట్‌కు వ్యతిరేకంగా కొన్ని ప్రశ్నలు వచ్చాయి. దీంతో విద్యార్థులు నష్టపోకూడదనే సదుద్దేశంతో వారికి 6 మార్కులు ఉచితంగా (గ్రేస్ మార్కులుగా) ఇవ్వాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. సబ్జెక్టు నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

**హిందీ పేపర్‌లో తప్పులు :** హిందీ పరీక్ష రాసిన విద్యార్థులకు 2 మార్కులు అదనంగా కలవనున్నాయి. హిందీ ప్రశ్నపత్రంలోని 3, 6 బిట్లలో ఇచ్చిన ప్రశ్నల కింద కొన్ని ఐచ్ఛికాలు (ఆప్షన్స్) ఉన్నాయి. ఆ ఆప్షన్లలో ముద్రణా పరంగా అక్షర దోషాలు ఉన్నట్లు సబ్జెక్టు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో ఆ రెండు ప్రశ్నలకు ఒక్కో మార్కు చొప్పున మొత్తం రెండు మార్కులు కలపాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, దీనికి ఒక చిన్న షరతు ఉంది. విద్యార్థులు కచ్చితంగా ఆ ప్రశ్నలకు జవాబు రాసి (అటెంప్ట్ చేసి) ఉండాలి. వారు తప్పు సమాధానం రాసినా సరే, ఆ మార్కులు ఇచ్చేస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు (డైరెక్టర్) శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు.

**ఇంగ్లీష్‌లో నాలుగు మార్కులు! :** ఆంగ్ల భాష (ఇంగ్లీష్) సబ్జెక్టు ప్రశ్నపత్రంలో ఒక పెద్ద పొరపాటే జరిగింది. పేపర్‌లో ఇచ్చిన 28వ ప్రశ్న నిర్దేశిత పాఠ్యపుస్తకం (టెక్స్ట్ బుక్) నుంచి రాలేదు. దాన్ని నేరుగా వర్క్ బుక్ నుంచి ఇచ్చారు. అండర్ లైన్ చేసిన నాలుగు పదాలకు వ్యతిరేక పదాలు రాయాలంటూ నాలుగు మార్కులకు ఈ ప్రశ్నను ఇచ్చారు. ఇలా ఇవ్వడం పరీక్షల బ్లూప్రింట్‌కు పూర్తిగా వ్యతిరేకం. దీనిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సబ్జెక్టు నిపుణుల కమిటీ ఈ ఫిర్యాదులను నిశితంగా పరిశీలించింది. వర్క్ బుక్ నుంచి ప్రశ్న ఇవ్వడాన్ని తప్పుబట్టింది. దీంతో ఆ 28వ ప్రశ్నకు విద్యార్థులు ఎలాంటి సమాధానం రాసినా, పూర్తిస్థాయిలో నాలుగు మార్కులు వేయాలని తుది నిర్ణయం తీసుకున్నారు.

**ఏప్రిల్ 6 నుంచి మూల్యాంకనం :** హిందీ, ఇంగ్లీష్ రెండు సబ్జెక్టులకు కలిపి అదనంగా 6 మార్కులు ఇస్తారు. ఈ కీలక సమాచారాన్ని ఇప్పటికే అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు (డీఈఓ) అధికారికంగా పంపించారు. పేపర్లు దిద్దే ఉపాధ్యాయులకు ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు. ఏప్రిల్ 6వ తేదీ నుంచి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం (కరెక్షన్) రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫలితాల విడుదలపైనా స్పష్టత వచ్చింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాలను ఏప్రిల్ నెలలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. కేవలం పది రోజుల వ్యవధిలోనే ఈ రెండు కీలక ఫలితాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. పదో తరగతి పేపర్ల కరెక్షన్ ప్రక్రియ ఏప్రిల్ 6న మొదలై 15వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత ఫలితాలను ప్రాసెస్ చేయడానికి సుమారు 8 నుంచి 10 రోజుల సమయం పడుతుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన వెంటనే, ఏప్రిల్ చివరి వారంలో పదో తరగతి ఫలితాలను అధికారికంగా విడుదల చేయాలని ప్రభుత్వ పరీక్షల విభాగం భావిస్తోంది.

# కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?



మొదటిపేజీ తరువాయి – తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వ ంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహారాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

# సినీ ఫక్కీలో తమ పైలట్ ను కాపాడుకున్న అమెరికా

మొదటిపేజీ తరువాయి – ఇరాన్ గడ్డపై అత్యంత సాహసోపేతమైన, ఉత్కంఠభరితమైన ఆపరేషన్ చేపట్టి, తమ వైమానిక దళ అధికారిని అమెరికా సైన్యం సురక్షితంగా రక్షించుకుంది. శత్రు దళాలు చుట్టుముడుతున్న వేళ, వ్యూహాత్మకంగా వ్యవహరించి తమ పైలట్ ను కాపాడుకున్న తీరు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. "అమెరికా సైనిక చరిత్రలోనే ఇది అత్యంత ధైర్యసాహసాలతో కూడిన రెస్క్యూ ఆపరేషన్" అని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించారు.

**కూలిపోయిన యుద్ధ విమానం... మొదలైన ఉత్కంఠ**

గత శుక్రవారం, దక్షిణ ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల్లో అమెరికాకు చెందిన ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమానాన్ని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. ప్రమాదాన్ని పసిగట్టిన విమానంలోని ఇద్దరు సిబ్బంది వెంటనే బయటకు దూకేశారు (ఎజెక్ట్ అయ్యారు). వీరిలో ఒకరిని అమెరికా దళాలు వెంటనే రక్షించగా, వెపన్స్ సిస్టమ్ ఆఫీసర్ ఆచూకీ లభించలేదు. కేవలం ఒక హ్యాండ్‌గన్‌తో అతడు 24 గంటలకు పైగా ఇరాన్ పర్వత ప్రాంతాల్లో ఒంటరిగా చిక్కుకుపోయాడు. అతడిని సజీవంగా పట్టుకునేందుకు ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ దళాలు, బసీజ్ ఫోర్స్‌లు, స్థానిక గిరిజన తెగలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టడం ప్రారంభించాయి.

ఈ క్లిష్ట సమయంలో అమెరికా గూఢచార సంస్థ 'సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ' రంగంలోకి దిగి కీలక పాత్ర పోషించింది. తొలుత, గాయపడిన పైలట్ కచ్చితమైన లొకేషన్‌ను గుర్తించి పెంటగాన్‌కు సమాచారం అందించింది. ఆ తర్వాత, ఇరాన్ దళాల దృష్టి మళ్లించడానికి ఒక అద్భుతమైన వ్యూహం పన్నింది. అమెరికన్ అధికారిని భూమార్గంలో ఒక కాన్వాయ్‌లో సరిహద్దులు దాటిస్తున్నట్లు నకిలీ సమాచారాన్ని ఇరాన్ వర్గాలకు అందేలా చేసింది. దీంతో ఇరాన్ దళాలు ఆ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని గాలింపును ఆ దిశగా మళ్లించాయి.

**నేవీ సీల్స్ రంగ ప్రవేశం... ఆపరేషన్ సాగిందిలా!**

సీఐఏ పన్నిన వ్యూహంతో ఇరాన్ దళాలు తప్పుదారి పట్టగా, అసలు కార్యాచరణను అమెరికా అత్యంత నిష్ణాతులైన 'నేవీ సీల్స్' బృందం ప్రారంభించింది. డజన్ల కొద్దీ అమెరికా యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించి రక్షణ కవచంలా నిలిచాయి. పర్వత ప్రాంతంలో దాక్కున్న అధికారిని నేవీ సీల్స్ బృందం సురక్షితంగా చేరుకుంది. ఈ ఆపరేషన్ సమయంలో అమెరికా, ఇరాన్ దళాల మధ్య ఘర్షణలు కూడా జరిగినట్లు సమాచారం. అమెరికాకు చెందిన ఒక డ్రోన్‌ను ఇస్ఫహాన్ ప్రాంతంలో కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. అంతకుముందు పైలట్‌ను రక్షించేందుకు వెళ్లిన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌పై స్థానిక తెగలు కాల్పులు జరిపిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. అయినప్పటికీ, అమెరికా దళాలు ఎక్కడా వెనక్కి తగ్గకుండా, తమ అధికారిని విజయవంతంగా రక్షించి వెనక్కి తీసుకొచ్చాయి. ఒక్క సైనికుడి ప్రాణాలను కాపాడేందుకు అమెరికా ఎంతటి సాహసానికైనా సిద్ధపడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. తమ అధికారిని సజీవంగా పట్టిచ్చిన వారికి ఇరాన్ రివార్డు కూడా ప్రకటించినట్లు వార్తలు వచ్చినా, అమెరికా వ్యూహం ముందు అవేవీ ఫలించలేదు. తమవైపు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఆపరేషన్ పూర్తయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో... అమెరికాకు చెందిన ఒక రవాణా విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. అయితే, ఆ విమానాన్ని, హెలికాప్టర్లను తామే పేల్చివేశామని... సాంకేతిక లోపంతో నిలిచిపోయిన వాటిని వ్యూహాత్మకంగా తామే ధ్వంసం చేశామని అమెరికా చెబుతోంది.

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు




మొదటిపేజీ తరువాయి – చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్




మొదటిపేజీ తరువాయి – హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమి ంచేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మిం చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

# కీసరలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కీసర,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. తుడుం శ్రీనివాస్ ఆహ్వానంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని అరహ ఐ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శిబిరంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు, రక్తపోటు పరీక్షలు నిర్వహించగా, నిపుణులైన వైద్యులు అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆరోగ్య సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న కంటి సమస్యలు, రక్తపోటు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా నియంత్రించవచ్చని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. శిబిరానికి హాజరైన వారికి మంచినీటి సౌకర్యం కల్పించడం విశేషం. కార్యక్రమంలో బోడ శ్రీనివాస్, తుడుం యాదగిరి, కుంటోళ్ళ సత్యనారాయణ, శీలం మల్లేష్, మొరుగు రవీందర్, రాగుల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు సమీపంలోనే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది.




www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా


## శాంతి విల్లేలో కొత్త రహదారులకు శ్రీకారం





**కాప్రా,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా డివిజన్ పరిధిలోని శాంతి విల్లే కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల పనుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మెరుగైన రహదారి సదుపాయాల ద్వారా రవాణా సౌకర్యాలు సులభతరం అవడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. శాంతి విల్లేలో నిర్మించనున్న సిమెంట్ రహదారులు వర్షాకాలంలో మురుగు, బురద సమస్యలను తగ్గించి కాలనీ వాసులకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి రహదారుల నిర్మాణం, కాలువల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో మరిన్ని పనులను తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఉచిత రక్తదానవైద్య శిబిరం నిర్వహణ





**మల్లాపూర్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్లాపూర్‌లో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం , ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు బొల్లంపల్లి వంశీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ శిబిరంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్, దంతూరి రాజు, జెమిలా బేగం, కోయగూర బాలరాజ్, ముజీబ్, ఎస్వీ కిట్టు, నిక్కి తదితరులు పాల్గొన్నారు. వారు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, మరింత మంది యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, చక్కెర స్థాయిల పరిశీలన వంటి సేవలు అందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విధమైన శిబిరాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించే అవకాశం కల్పిస్తాయి. అంతేకాకుండా, ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించడంతో పాటు, రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చనే సందేశం విస్తృతంగా చేరింది.

## మల్లాపూర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా



**మల్లాపూర్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్లాపూర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్, సీనియర్ నాయకుడు దంతురి రాజు గౌడ్, నాయకులు నెమలి అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్, జెమిలా బేగం, ఎస్వీ కిట్టు, వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్, టిల్లు ముదిరాజ్, శ్రీనివాస్, శిలాజ, లావణ్య, సునీత, ఫిరోజ్, జానీ, నిక్కీ టిల్లు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్, వినేష్ యాదవ్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం శాంతియుతంగా, ఉత్సాహభరితంగా జరిగింది.

## సైనిక్పురిలో బాలల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం





**కాప్రా,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సైనిక్పురి ప్రాంతంలోని ఏవి బ్యాడ్మింటన్ అకాడమీలో బాలల బ్యాడ్మింటన్ పోటీలకు ఘనంగా శ్రీకారం చుట్టారు. విక్టర్ సెటిలర్స్ ఆధ్వర్యంలో అండర్-11, 14, 17 విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులలో క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్రీడలు వినోదం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడా లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరిన ఆయన, స్థానిక స్థాయిలో జరిగే పోటీల ద్వారానే అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అకాడమీ నిర్వాహకుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నవీన్ గౌడ్, ప్రధాన శిక్షకుడు లక్ష్మణ్, నిర్వాహకుడు లక్ష్మణ చారి, క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గోధుమకుంటలో ఉచిత వైద్య శిబిరం 165 మందికి సేవలు





**కీసర,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం రాంపల్లి సమీపంలోని గోధుమకుంట గ్రామ పంచాయితీ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, కుషాయిగూడ నవోదయ సంక్షేమ వేదిక మరియు కీసర మండల కార్మిక సంఘ కమిటీలు సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. గ్రామ నాయకులు వంగేటి పర్వత రెడ్డి, ఊటుకూరి పవన్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో వైద్య సేవలు ఖరీదైనవిగా మారిన నేపథ్యంలో పేదల కోసం గ్రామాల్లో ఉచిత శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు కంటి ముత్యబిందు శస్త్రచికిత్సలను ఉచితంగా చేయించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పిడబ్ల్యుటి, ఎంఎస్వి ట్రస్ట్ మరియు శ్రీకర ఆసుపత్రి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, రక్తపోటు, మధుమేహం మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ అనిల్ కుమార్ బృందం కంటి పరీక్షలు చేయగా, దమ్మాయిగూడ, సాకేత్ ప్రాంతాలకు చెందిన దంత వైద్యుల బృందం దంత పరీక్షలు నిర్వహించింది. శ్రీకర ఆసుపత్రి వైద్యులు సాధారణ వైద్య సేవలు అందించారు. నాగారం వెంకటేష్ మరియు కుమారి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 165 మంది ఈ శిబిరంలో పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ట్రస్ట్ తరపున రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ వరప్రసాద్, ఎంఎస్వి అధ్యక్షురాలు శ్రీదేవి, ట్రస్ట్ నాయకులు దేవిరెడ్డి, జీవీ రావు, పురుషోత్తం రెడ్డి, సంతోష్, సంతోషి, కార్మిక సంఘ నాయకులు బంగారు నర్సింగ్ రావు, శిబిర సమన్వయకర్త సునీల్ కుమార్, గ్రామ నాయకులు ఊటుకూరి పవన్, చీర వినోద్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సాయి నగర్‌లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కు నిధులు

### - సీఎం చిత్రపటానికి పాలాభిషేకం





**మల్లాపూర్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శక్తి సాయి నగర్ డివిజన్‌లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. యాదవ సంఘం అభివృద్ధికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు యెల్లేష్ యాదవ్, రాజ్‌కుమార్ యాదవ్, మల్లి యాదవ్, కుమార్ యాదవ్, మధు యాదవ్, వినేష్ యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కప్పర సాయి కిరణ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, దంతూరి రాజు గౌడ్, కోయిగుర బాలరాజ్ గౌడ్, ఎస్వి కిట్టు, వి. శ్రీనివాస్, మనోహర్, పంజాల శ్రీను, జానీ వేణు, నిక్కీ గౌడ్, టిల్లూ ముదిరాజ్, జాని భాయ్, విజయ్ రెడ్డి, ఫిరోజ్, అన్వర్, జయంత్ గౌడ్, రింకు, టిల్లూ తదితరులు హాజరయ్యారు. మహిళా నాయకురాళ్లు జమీలా బేగం, శైలజ, సునీత, లావణ్యలు కూడా పాల్గొని మద్దతు తెలిపారు. చివరగా ప్రజల అభివృద్ధి కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, శక్తి సాయి నగర్ ప్రాంత అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగుతుందని నెమలి అనిల్ కుమార్ తెలిపారు.

## యువతకు ఆదర్శం జగ్జీవన్ రామ్ జీవితం

### - సమానత్వం కోసం పోరాడిన మహానేతకు నివాళి





**కాప్రా,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాసేవకుడిగా విశిష్ట స్థానం సంపాదించుకున్నారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, అనేక సంవత్సరాలు కేంద్ర మంత్రిగా సేవలందించారు. ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం నిరంతరం పోరాడిన ఆయనను దేశం గొప్ప నాయకుడిగా గుర్తించింది. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటికీ ఆదర్శం అని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం సాధించాలంటే ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయడం, అణగారిన వర్గాలకు న్యాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. బొంతు శ్రీదేవి యాదవ్ స్థానిక రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సేవలో ముందంజలో నిలుస్తున్నారు. డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ఆమె చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సేవలందిస్తున్నారు.

## మాధురి విద్యాలయం లో ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు



### - అంబరాన్నిటిని సంస్కృత కార్యక్రమాలు





**శంఖవరం,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామం లో గల మాధురి విద్యాలయం లో అంగరంగా వైభవం గా 8వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాధురి విద్యాసంస్థల చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు, సీతాదేవి దంపతులు మరియు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు జ్యోతి ప్రజలను చేశారు. ఈ వేడుకలకు కాకినాడ జిల్లా ఆర్ టి ఒ బి వి మురళి కృష్ణ, జెఎన్టియు ప్రొఫెసర్ కె వి ఎస్ మురళి కృష్ణ, శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకట రమణ, ముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఆర్టిఒ బి.వి మురళి కృష్ణ, మాట్లాడుతూ, వాహనాలు నడిపేడప్పుడు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తల్లిదండ్రులు భాద్యత తీసుకోవాలని, ఉన్నత విద్య క్రమ శిక్షణ నేర్పుతుందన్నారు. శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకట రమణ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ శాంతం గడపాలని, సమస్య వస్తే చెప్పుకునే వారు లేక పిల్లలు చెడు పోతున్నారని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కీలకమని అన్నారు. అనంతరం జెఎన్టియు ప్రొఫెసర్ కె వి ఎస్ మురళి కృష్ణ, మాట్లాడుతూ, పిల్లల ఇష్టాలను తెలుసుకునే చక్కటి విద్యను నేర్పించాలని, తన కోపాన్ని గుప్పిట్లో పెట్టుకున్న వాడే ప్రపంచాన్ని జయయిస్తాడని, రాముడు వలే జ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్తులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని, విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు (శివ) ఆత్మ కమిటీ తుని జోన్ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, వైకాపా నేత అడపా సోమేష్ మాధురి విద్యాలయం సిబ్బంది, భారీ సంఖ్య లో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా





**కాప్రా,ఏప్రిల్05.అక్షర టైమ్స్: :** ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో ఉన్న మూడు బొమ్మల వద్ద ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన కేశెట్టి ప్రసాద్ , బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ రాజకీయ చరిత్రలో మహోన్నత నాయకుడిగా నిలిచారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. దేశ నిర్మాణంలో ఆయన పాత్ర విశేషమని, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ పలు కీలక రంగాల్లో అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే, కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయం, సమానత్వానికి కట్టుబడి ఉందని, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**కుక్కునూరు,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గణపవరం గ్రామం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని నాయకులు, యువత, అభిమానులు కలిసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాడిద ఉమామహేశ్వరరావు మాదిగ, టిడిపి గణపవరం గ్రామపంచాయతీ అధ్యక్షులు గాడిద రాంబాబు మాదిగ, గద్దల వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గాడిద ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని, సమాజంలో సమానత్వం స్థాపన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన రాజకీయ జీవితంలో సాధించిన విజయాలు, సామాజిక సేవలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు ప్రముఖులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం పాల్గొన్నవారు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

# పీర్జాదిగూడలో వైభవంగా వెంకటేష్ టెక్స్‌టైల్స్ & మెన్స్ వేర్ ప్రారంభోత్సవంలో హాజరైన తుంగతుర్తి రవి





**ఉప్పల్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేష్ టెక్స్‌టైల్స్ & మెన్స్ వేర్ షోరూమ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కెనరా నగర్ బస్ స్టాప్ (వరంగల్ హైవే, పిల్లర్ నెం. 90) సమీపంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ శ్రీ తుంగతుర్తి రవి హాజరయ్యారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వస్త్రాలను మరియు సరికొత్త మెన్స్ వేర్ కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చిన యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. వ్యాపార రంగంలో ఈ సంస్థ మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు జలేందర్ రెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్ బండిరాళ్ల భాస్కర్, కవిడె కుమార్,నవీన్ యాదవ, రఘు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**పెన్ పహాడ్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఒగ్గు రవి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సర్వోత్తమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తూముల సురేష్ రావు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సర్వోత్తమ్ రెడ్డి అందిస్తున్న సేవలు అమోఘమని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మండల ముఖ్య నాయకులు చెన్నాగాని రాంబాబు గౌడ్, ఎస్కె సైదులు, వగ్గు దేవయ్య, యువజన నాయకులు భూక్యా శివ నాయక్ వార్డు మెంబర్లు వగ్గు వీరయ్య, ఎడవెల్లి సతీష్,వగ్గు విక్రమ్, సన్నాయిల సైదులు, పేరూరి వెంకటేశ్వర్లు,తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రంప యర్రంపాలెం అగ్ని ప్రమాద బాధితుల కు మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్స్ మరియు గంగాలమ్మ గుడి యూత్ 10000/రూ ఆర్థిక సహాయం అందచేత



**గోకవరం,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** గోకవరం మండలం రంప యర్రం పాలెం గ్రామంలో కుంజాల రఘు పతి,కుటేటి దుర్గారావు చెందిన రెండు తాటికిల్లు అగ్ని ప్రమాదం జరిగి కాలిపోయాయి. అందులో భాగంగా వాళ్ల యొక్క వస్తువులు దుస్తులు బంగారం వెండి మిగతా అన్ని వస్తువులు దగ్ధంయ్యాయి.. ఈ యొక్క విషయం తెలుసుకుని రంప ఎర్రంపాలెం మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్... దిండి వీర బాబు మరియు గంగాలమ్మ గుడి వీధి యూత్ కుర్రోళ్ళు గంట తేజ.. పళ్ళాంశెట్టి పవన్.. నేమల వీర బాబు..పంతం సాయి..నేమల ప్రసాద్..ఐనకొండ అంజి..కోన అరుణ్..సికట్ల శివ.. దాకారపు అజయ్..నాగులాపల్లి డాన్ అందరికి ధన్యవాదము ఆ యొక్క కుటుంబానికి 10000... రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# రాజిరెడ్డి పేరుపై వివాదం రాజకీయ కక్షలే కారణమని సీపీఐ విమర్శ




**ఉప్పల్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ చేస్తున్న చర్యలు రాజకీయ ద్వేషానికి నిదర్శనమని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్ బోస్ విమర్శించారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ బండారి రాజిరెడ్డి కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్‌గా, ఉప్పల్ తొలి శాసనసభ్యుడిగా ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడి విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడి పేరును ప్రజా ప్రాజెక్టుకు ఇవ్వడాన్ని కూడా బీజేపీ వ్యతిరేకించడం వారి అసలు వైఖరిని వెల్లడిస్తోందన్నారు.ప్రజా సమస్యలపై స్పందించలేని బీజేపీ, పేర్ల రాజకీయంతో ప్రజలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి, ధరల నియంత్రణ వంటి అంశాల్లో విఫలమైన కారణంగా ఈ విధమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు.దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం ఆర్థిక వివక్ష చూపుతోందని బోస్ ఆరోపించారు. దక్షిణ రాష్ట్రాలు అధికంగా ఆదాయం సమకూర్చినా తగిన నిధులు తిరిగి ఇవ్వడం లేదని అన్నారు. ఉప్పల్‌నారపల్లి కారిడార్ నిర్మాణంలో కేంద్రం పూర్తిగా నిధులు ఇస్తోందన్న బీజేపీ వాదన తప్పుదారి పట్టించేదని, భూసేకరణ వంటి ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని స్పష్టం చేశారు. కేంద్రం తన వైఖరిని మార్చి దక్షిణ రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని నిలిపివేయాలని, లేకపోతే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు జీ దామోదర్ రెడ్డి, టి సత్య ప్రసాద్, కె ధర్మేంద్ర, నర్సింహా రావు, గిరిబాబు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన పరమేశ్వర్ రెడ్డి

## - అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

## - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మార్చి05.అక్షర టైమ్స్:–** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా పర మేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి. మల్లికార్జున్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. మల్లికార్జున్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ మరియు మల్లికార్జున్ నగర్ కాలనీ నాలా పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని పరమేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు. శేషసాయి నగర్ కాలనీ మరియు మల్లికార్జున్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సత్తిరెడ్డిగారు,నాగేష్ ,రంగారెడ్డి ,రంగనాథ్ గౌడ్,గాలయ్య ,ఓబుల్ రెడ్డి,నారాయణరెడ్డి ,ఓబులేష్ ,సంతోష్, మూర్తి ,కొండల్ రెడ్డి, సమ్మయ్య ,శ్రీనివాస్ రెడ్డి, గోపి , నాగేశ్వరరావు, గణేష్, జనార్ధన్, రాజు, గోపాల్ రెడ్డి సురేందర్ రెడ్డి,మధు ,బ్రహ్మానందం, యాదయ్య, గోపి నాయక్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సాయి నగర్ డివిజన్ లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 22 లక్షలు మంజూరు





**ఉప్పల్,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–:** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శక్తి సాయి నగర్ డివిజన్‌లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 22 లక్షలు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలఅభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయ విషయం. యాదవ సంఘం అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుంది అని తెలిపారు. అలాగే ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు భారీగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు యెల్లేష్ యాదవ్, రాజ్‌కుమార్ యాదవ్, మల్లి యాదవ్, కుమార్ యాదవ్, మధు యాదవ్, వినేష్ యాదవ్ ,ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కప్పర సాయి కిరణ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, దంతూరి రాజు గౌడ్, కోయిగుర బాలరాజ్ గౌడ్, ఎస్‌వి కిట్టు, వి. శ్రీనివాస్, మనోహర్, పంజాల శ్రీను, జానీ వేణు, నిక్కీ గౌడ్, టిల్లూ ముదిరాజ్, జాని భాయ్, విజయ్ రెడ్డి, ఫిరోజ్, అన్వర్, జయంత్ గౌడ్, రింకు,టిల్లూ అలాగే మహిళా నాయకురాళ్లు జమీలా బేగం, శైలజ,సునీత,లావణ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. చివరగా, ప్రజల అభివృద్ధి కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, శక్తి సాయి నగర్ ప్రాంత అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగుతుందని నెమలి అనిల్ కుమార్ తెలిపారు.

# నాగార్జున నగర్‌లో హిందూ సమ్మేళనానికి సన్నాహాలు వేగం



**కాప్రా,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీలో హిందూ సమ్మేళన ఉత్సవ సమితి కార్యవర్గాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమితిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 26న శుభోదయ కాలనీలో జరగనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయడానికి నాగార్జున నగర్ సహా 15కి పైగా కాలనీల ప్రతినిధులతో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా మదిర వెంకట రాంబాబు, ఉపాధ్యక్షులుగా కంచుగంట్ల మల్లేశ్, భాస్కర్ పటేల్, కృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా భట్టిప్రోలు సూర్యప్రకాష్, సహ కార్యదర్శులుగా శంకర్ రెడ్డి, తూతిక శివ, అరుణ్, కేశవ్, కె. యశ్వంత్ సాగర్, కోశాధికారిగా జయకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.వాసవీ శివా నగర్‌లోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కాలనీల సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మదిర వెంకట రాంబాబు మాట్లాడుతూ, ప్రతి కాలనీ నుంచి అధిక సంఖ్యలో కుటుంబాలు సమ్మేళనంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ధర్మంపై అవగాహన పెంపొందించడంలో ఈ సమ్మేళనం కీలక పాత్ర పోషిస్తుందని, కులాలు, రాజకీయ భేదాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. ఇతర సభ్యులు కూడా తమ అభిప్రాయాలు తెలియజేశారు.

# గోకవరంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుక



**గోకవరం,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** గోకవరం మండలంలో గోకవరం గ్రామంలో స్థానిక టానా సెంటర్ వద్దనున్న బాబు జగజీవన్ రావు కమ్యూనిటీ హాలు వద్ద దివంగత నేత బాబు జగజ్జీవన్ రావ్ 119వ జన్మదిన వేడుక ను పురస్కరించుకొని అనేకమంది కూటమి నాయకులు పాల్గొని ఉన్నారు. బాబూజీ శక్తివంతమైన నాయకుడని దళితులలో చక్కటి ప్రతిభ కనబరిచినటువంటి రాజనీతి ఆజ్ఞుడు భారతదేశానికి ఉప ప్రధాని చేయడమే కాకుండా అనేక ముఖ్యమైన శాఖలను అవలీలగా పరిపాలించిన మహనీయుడని ఇటువంటి వారి నాయకత్వం వలన బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి దిశగా రావడం జరుగుతుందని బాబూజీ లాంటి నాయకులను జ్ఞాపకం చేసుకోవడం చాలా ఆనందదాయకమని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోక వరం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పైల శ్రీను గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోట బాపన్న దొర గోకవరం మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్ స్టేట్ కౌన్సిల్ నెంబర్ సత్తి వెంకటరెడ్డి సర్పంచ్ పులపర్తి బుజ్జి గోకవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు పాలాడి శ్రీనివాసరావు గోకవరం మండల యువత అధ్యక్షులు పల్లెల బాబి బిజెపి జిల్లా కార్యదర్శి కోన సురేష్ బిజెపి రైల్వే బోర్డు నెంబర్ బత్తుల వెంకన్న బాబు ఏఎంసీ డైరెక్టర్ గవిని దుర్గా ప్రసాద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకర రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, గోకవరం గ్రామ కార్యదర్శి గున్నూరు లాజరు, బిజెపి సీనియర్ నాయకులు మక్కా శ్రీను, సీనియర్ నాయకులు మలువలస ముత్యాలరావు , గోక నాగేశ్వరరావు, గోకవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తా చిట్టిబాబు, మొదలగు వారు పాల్గొని ఉన్నారు

# సంధ్యా వేళ సూర్య కిరణాలతో శివార్చన

## - కీసరగుట్టలో ఆధ్యాత్మిక వైభవం



**కీసర,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసరగుట్ట శ్రీ భవాని సమేత శివ దుర్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం సంధ్య వేళ అరుదైన ఆధ్యాత్మిక దృశ్యం భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యక్ష దైవమైన సూర్య నారాయణ మూర్తి తన కిరణాలతో స్వామివారిని అర్చించిన దృశ్యం దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆహ్లాదాన్ని కలిగించింది. సంధ్యాసమయంలో సూర్య కిరణాలు ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించి శివలింగాన్ని తాకడం విశేషంగా భావించబడింది. ఈ పవిత్ర క్షణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించి, ఓం నమః శివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.శివలింగం, సూర్యకిరణాల మధ్య అవినాభావ సంబంధం ఉందని ఆధ్యాత్మిక వేత్తలు పేర్కొంటున్నారు. సూర్యుడు జీవశక్తికి మూలం కాగా, శివలింగం సృష్టి తత్త్వానికి ప్రతీకగా భావిస్తారు. ఈ నేపథ్యంలో సూర్యకిరణాలు శివలింగాన్ని స్పృశించడం ప్రకృతి మరియు పరమాత్మల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని సూచిస్తుందని విశ్వసిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆదిత్య దేవుని కిరణాలతో స్వామివారి దర్శనం కలగడం అపూర్వమైన అనుభూతిగా భావిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల రద్దీ కొనసాగింది.

# యేసు క్రీస్తు పునరుత్థానము ద్వారా మరణమును జెయించెను









**కురిచేడు,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** క్రీస్తు పునరుత్థానం ద్వారా మరణమును జెయించెను అని బెరాకా చర్చి పాస్టర్ జెన్నిపోగు రవికుమార్ తెలిపారు.ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని ప్రధాన చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేకనకొండ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో తెల్లవారు జామున కొండపై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి సజీవుడై లేచిన సంధర్భాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఈ ప్రత్యేక సందర్భంగా రవికుమార్ సందేశమిస్తు పునరుత్థానము క్రైస్తవ చరిత్రకు మకుటం. క్రైస్తవ విశ్వాసానికి మూలం ఏసు పునరుద్ధరణ, పునర్ అంటే తిరిగి, ఉత్థానము అంటే లేచుట. పునరుత్థానం అంటే తిరిగి లేచుట. ఈస్టరు అని ఆంగ్లంలో పునరుత్థానం అని తెలుగులో పిలుస్తాం. పునరుత్థానం ద్వారా మరణం, మరణించింది. మరణపు ముల్లు విరువబడింది. మరణానికి మరణం కలిగింది. కనుకనే మనందరికి ఆనందం కలిగింది. పునరుత్థానం నాడు యేసు మృతిని జయించి తిరిగి లేచాడు. అంటే లేఖనములను నెరవేర్చుటకు తిరిగి లేచి మనుష్యులకు 12 పర్యాయములు ప్రత్యక్షం అయ్యాడు. క్రీస్తు సజీవంగా లేచాడని నమ్మవలసి ఉంది.నమ్ముట నీవలన అయితే నమ్మువారికి సమస్తము సాధ్యం అని యేసు చెప్పాడు. అంటు బైబిలు గ్రంథములోని లేఖనాలను క్రైస్తవులకు వివరించారు.

# సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

## 118 వ జయంతి వేడుకలలో జడ్పీటీసీ నాగిరెడ్డి







**కురిచేడు,ఏప్రిల్05.అక్షర టైమ్స్:–** సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి తెలిపారు.118 వ జయంతి సందర్భంగా కురిచేడు పట్టణ యస్ సి సెల్ మరియు మండల సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఆదివారం జడ్పీటీసీ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘణ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ భారత దేశం మాజీ ఉపప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానేత, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని అన్నారు. పట్టణ యస్ సి సెల్ అధ్యక్షులు కంభంపాటి నాగరాజు మాట్లాడుతూ ఆయన చూపించిన మార్గం సమానత్వం, సామాజిక న్యాయం, అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని తెలిపారు. మండల సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, ముఖ్యంగా వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదని అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయ సాధనలో కట్టుబడి మనందరం పని చేయాలని వెల్లడించారు. ఈ సందర్భంగా యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ మహమ్మద్ జానీ,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంకె గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, మండల యస్ సి సెల్ ఉపాధ్యక్షుడు కంభంపాటి వెంకట రమణయ్య, మండల యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి కంభంపాటి ప్రశాంత్, మండల దివ్యాంగుల కమిటీ ప్రధాన కార్యదర్శి కంభంపాటి మండల సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కంభంపాటి అనిల్ సాయన్న, మండల యస్ సి సెల్ కార్యవర్గ సభ్యులు కమ్మిలి లూకయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ యూసఫ్, నాయకులు వెలుతుర్ల ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తులసి దళాలు నమలవద్దు అనే ఆధ్యాత్మిక నమ్మకం వెనుక సైంటిఫిక్ రీజన్ ఏమిటంటే



తులసి అధ్యాత్మికంగానే కాదు ఆయుర్వేదంలో కూడా ప్రముఖ స్థానం ఉంది. తులసిలో అనేక ఔషధ గుణాలున్నాయి. దీంతో చాలా మంది ఉదయం ఖాళీ కడుపుతో తులసి ఆకులను నములుతారు. అయితే ఇలా చేయడం తప్పు. దంతాలు తులసి ఆకును తాకకూడదు. ఎందుకంటే ఇది చెడు రసాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. అందుకే తులసి నమలడానికి బదులుగా.. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తులసిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.. తులసి అన్ని వ్యాధులకు మందు. ఇది శారీరకంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఆధ్యాత్మికంగానే కాదు.. సైన్స్ దృక్కోణంలో కూడా తులసి మంచిది. తులసి పూజ వల్ల ఇంట్లో శాంతి, ఆనందం నెలకొంటాయి. అంతేకాదు తులసి ఆకులు ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. పిల్లలకు జలుబు, జ్వరం వచ్చినప్పుడు తులసి ఆకులను కషాయం రూపంలో ఇస్తారు. ఇది ఆరోగ్యానికి మంచిది. అందువల్ల తులసి ఆకులను ఉదయం ఖాళీ కడుపుతో తింటారు. అయితే ఈ అలవాటు వాస్తవంగా ఆరోగ్యానికి హానికరమని చెబుతున్నారు. వాస్తవంగా తులసి దళాలు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. వీటిని నేరుగా దంతాలతో నమలడం మాత్రం మంచిది కాదు. తులసిని నమిలి తింటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఈ రోజు తులసి ఆకులను నేరుగా ఎందుకు నమల కూడదు? ఆరోగ్యం కోసం తులసి ఆకులను ఎలా తీసుకోవాలి తెలుసుకుందాం.. తులసి ఆకులను ఎందుకు నమలకూడదు? తులసి ఆకులు పాదరసం వంటి అంశాలను కలిగి ఉన్నాయి. కనుక వీటిని నోట్లో వేసుకుని నేరుగా దంతాలతో నమలడం నోటి ఆరోగ్యానికి హానికరం. ప్రతిరోజూ తులసిని నమలడం ప్రారంభించినప్పుడు.. ఈ అలవాటు నెమ్మదిగా దంతాల ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. క్రమంగా దంతాలు సున్నితంగా మారుతాయి. దంతాలు బలహీనం అవుతాయి. అలాగే తులసి ఆకుల తేలికపాటి ఘాటు నోటిలో చికాకు, పుండ్లను కలిగిస్తుంది. తులసి ఆకులను ఎలా తీసుకోవాలంటే తులసి ఆకులను నమలడానికి బదులుగా.. తులసి ఆకులతో కషాయాలను లేదా తులసి ఆకుల సారాన్ని త్రాగాలి. తులసి ఆకులను నీటి నానబెట్టి తేనె కలిపి కూడా తినవచ్చు. ఇలా చేయడం వలన దంతాలకు హాని కలగదు. పైగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. తులసి మొక్క హిందువులకు పవిత్రమైన మొక్క. కనుక తులసి దళాలను కోసేందుకు కూడా కొన్ని నియమలున్నాయి. ఎప్పుడు బడితే అప్పుడు ఎలా బడితే అలా తులసి వినియోగం అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. తులసిని నమలడం కంటే, తులసి ఆకులను నీటిలో వేసుకుని తాగడం మంచిది. తులసిని నేరుగా పళ్ళతో కొరికరాదు అని హిందువుల నమ్మకం.

## బలంతో కాదు బుద్ధితో కొట్టండి.. ఎవర్నైనా ఓడించే బ్రెయిన్ పవర్ సీక్రెట్.. ఇవి పెంచుకోండి..



తెలివితేటలు పుట్టుకతోనే వస్తాయని చాలామంది నమ్ముతారు. కానీ, అది నిజం కాదు! మీ రోజువారీ అలవాట్లు మెదడు పనితీరుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. సరైన జీవనశైలి, నిరంతర అభ్యాసంతో ఎవరైనా తమ ఐక్యూ (తెలివితేటలు) పెంచుకోవచ్చు. తెలివితేటలే సమాజంలో మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెడుతుంటాయి. మీ మెదడును చురుకుగా మార్చి, తెలివిని పెంచే కొన్ని రహస్యాలు ఇక్కడ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందామా? తెలివైన వారు పుట్టుకతోనే అలా ఉంటారని చాలామంది అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. రోజువారీ అలవాట్లు మెదడు పనితీరును గణనీయంగా ప్రభావితం చేస్తాయి. నిరంతర అభ్యాసం, సరైన జీవనశైలితో ఎవరైనా తమ ఐక్యూను పెంచుకోవచ్చు. మీ మెదడును చురుకుగా మార్చి, తెలివిని పెంచే కొన్ని రహస్యాలు ఇక్కడ ఉన్నాయి:

**1. కొత్త విషయాలు నేర్చుకోండి:**

ప్రతిరోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలి. అది కొత్త భాష కావచ్చు, సంగీత వాయిద్యం నేర్చుకోవడం కావచ్చు, లేదా ఒక పుస్తకం చదవడం కావచ్చు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం వల్ల మెదడులో కొత్త న్యూరల్ మార్గాలు ఏర్పడతాయి. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

**2. తగినంత నిద్ర పొందండి:**

మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం. తగినంత నిద్ర లేకపోతే, మెదడు అలసిపోతుంది, ఏకాగ్రత తగ్గుతుంది. ప్రతిరోజు 7-8 గంటలు నిద్రపోవడం వల్ల మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది, మరుసటి రోజు చురుకుగా పనిచేస్తుంది.

**3. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి:**

శారీరక వ్యాయామం మెదడు ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం. వ్యాయామం రక్త ప్రసరణను పెంచుతుంది. మెదడుకు ఆక్సిజన్, పోషకాలు సరిగా అందుతాయి. ఇది మెదడు కణాల పెరుగుదలకు, జ్ఞాపకశక్తి మెరుగుదలకు సాయపడుతుంది.

**4. పజిల్స్, మెదడు ఆటలు ఆడండి:**

సుడోకు, క్రాస్‌వర్డ్ పజిల్స్, చెస్ లాంటి మెదడు ఆటలు మెదడుకు వ్యాయామం. ఇవి సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, విశ్లేషణాత్మక ఆలోచనను మెరుగుపరుస్తాయి.

**5. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి:**

మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రొటీన్లు ఉండాలి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ (చేపలు, గింజలు), యాంటీఆక్సిడెంట్లు (బెర్రీలు, ఆకుపచ్చ కూరగాయలు) మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి.

**6. ఒత్తిడిని తగ్గించుకోండి:**

దీర్ఘకాలిక ఒత్తిడి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి, మెదడును ప్రశాంతంగా ఉంచడానికి సాయపడతాయి.

**7. సామాజికంగా కలవండి:**


స్నేహితులు, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం మెదడుకు ఉత్తేజాన్ని ఇస్తుంది. ఇతరులతో సంభాషించడం వల్ల కొత్త ఆలోచనలు, దృక్కోణాలు అలవడతాయి.

**8. కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి:**

ఏదైనా కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. అది వంట కావచ్చు, పెయింటింగ్ కావచ్చు, లేదా ఒక కొత్త ప్రోగ్రామింగ్ భాష కావచ్చు. కొత్త నైపుణ్యాలు మెదడులోని వివిధ భాగాలను చురుకుగా చేస్తాయి. ఈ అలవాట్లను మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా, మీరు మీ ఐక్యూను పెంచుకోవడమే కాకుండా, మెరుగైన మానసిక ఆరోగ్యంతో జీవించగలరు.

### మీకు ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?

# మూత్రపిండాల సమస్య కావచ్చు!



మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. ఉదయం నిద్ర లేవగానే.. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, అవసరమైన పోషకాల సమతుల్యతను కూడా కాపాడుతాయి. కానీ కొన్నిసార్లు శరీరంలోని ఈ ముఖ్యమైన అవయవం ఇబ్బంది పడుతూ ఉంటుంది. కానీ దాని నష్టం సంకేతాలను మనం అర్థం చేసుకోలేము. ఈ నిర్లక్ష్యం ప్రమాదకరం కావచ్చు. ఆ సంకేతాలు ఏమిటి? మన మూత్రపిండాల ఆరోగ్యం గురించి మనం అప్రమత్తంగా ఉండాలి.

**ముఖం మీద వాపు:**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మీ కళ్ళ చుట్టూ, మీ ముఖం మీద వాపు కనిపిస్తే, అది మూత్రపిండాల దెబ్బతింటుందని హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరంలో సోడియం, ద్రవం సమతుల్యతను నియంత్రిస్తాయి. అవి సరిగ్గా పనిచేయలేనప్పుడు కణజాలాలలో ద్రవం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది వాపుకు కారణమవుతుంది.

**మూత్రంలో నురుగు**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మూత్రం నురుగుగా ఉంటే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. శరీరంలో అవసరమైన ప్రోటీన్లను నిర్వహిస్తూనే మూత్రపిండాలు వ్యర్థాలను తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేనప్పుడు ప్రోటీన్ లీక్ కావడం ప్రారంభమవుతుంది. ఇది ఈ సమస్యకు దారితీస్తుంది.

**ఉదయం అలసిపోయినట్లు అనిపిస్తుంది**

ఉదయం నిద్ర లేచిన తర్వాత శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతింటున్నాయనే హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు ఈ విషపదార్థాలు రక్తంలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా అలసట, ఏకాగ్రత పెట్టడంలో ఇబ్బంది మొదలైనవి అనుభూతి చెందుతాయి.

**చర్మం పొడిబారడం, దురద**

మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. మురికిని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం వల్ల శరీరంలోని ఈ రెండు మూలకాల సమతుల్యత చెదిరిపోతుంది.

**దుర్వాసనజి**

ఉదయం నిద్ర లేవగానే దుర్వాసన రావడం కూడా మూత్రపిండాల సమస్యను సూచిస్తుంది. మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోవడం వల్ల, రక్తంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది దుర్వాసనకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని యురేమిక్ ఫ్యాట్ అంటారు.

**మూత్రంలో రక్తం**

మూత్రంలో రక్తం చూసి ప్రజలు తరచుగా భయపడతారు. కానీ ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల రాళ్ల వల్ల సంభవించవచ్చు. అయితే, నొప్పి లేకుండా మూత్రంలో రక్తస్రావం అనేది మూత్రపిండ కణ క్యాన్సర్ లేదా మూత్రాశయ క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధికి సంకేతం కావచ్చు.

**ఆకలి లేకపోవడం, అలసట**

ఆకలి లేకపోవడం, అలసట సాధారణ లక్షణాలు. కానీ రోగి మూత్రపిండాల వ్యాధి ముదిరిన దశలో ఉన్నప్పుడు ఈ లక్షణాలు కనిపించవచ్చు. ఇది రక్తహీనత పరిస్థితి కారణంగా జరుగుతుంది.

### గుమ్మడి విత్తనాలు ఆరోగ్యానికి మంచివే..

## కానీ వీరికి మాత్రం విషంతో సమానం! బీకేర్ ఫుల్..



గుమ్మడి గింజలను క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం.. గుమ్మడికాయ గింజలు ఆరోగ్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానిక మంచిది. కానీ మంచిదికదాని అతిగా తీసుకుంటే అమృతం కూడా విషంగా మారుతుందని మీరు విని ఉంటారు. ఈ విషయంలో గుమ్మడికాయ గింజలకు ఎలాంటి మినహాయింపులేదు. వీటిని ఎక్కువగా తినడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..


**గుమ్మడి గింజల దుష్ప్రభావాలు ఇవే..**


ఆరోగ్యానికి మంచి చేసే గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వాటిని అధికంగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయని నిపుణులు అంటున్నారు. గుమ్మడి గింజలను అధికంగా తీసుకోవడం వల్ల కొంతమంది బరువు పెరిగే అవకాశం ఉంది. గుమ్మడి గింజలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు రావచ్చు. గుమ్మడి గింజల అలెర్జీ ఉంటే, వాటిని తీసుకోవడం తగ్గించడం మంచిది. ఈ విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, దగ్గు వస్తుంది. గుమ్మడికాయ గింజలను తరచుగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తపోటు తగ్గుతుంది. కాబట్టి ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు వీటిని తినకపోవడమే మంచిది. గుమ్మడి గింజలను చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఈ విత్తనాలు పిల్లల గొంతులో చిక్కుకునే అవకాశం ఉంది. పెద్దలు కూడా దీన్ని సరిగ్గా నమిలి, తిని మింగాలి. గుమ్మడికాయ గింజలను సరిగ్గా తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల మంచి కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సలాడ్లు, గ్రానోలా బార్లు, స్మూతీస్ వంటి ఆహారాల్లో గుమ్మడికాయ గింజలను తీసుకోవచ్చు. వీటిని తేలికగా వేయించి కూడా తీసుకోవచ్చు. ఈ కంటెంట్ సాధారణ సమాచారం మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

### వెన్ను, నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారా..

## రిలీఫ్ కోసం ఈ యోగాసనాలు ట్రై చేయండి

చాలా సార్లు బరువైన వస్తువులను ఎత్తడం లేదా కూర్చునే విధానంలో మార్పు వలన వెన్నునొప్పి సమస్య వస్తుంది. వాస్తవంగా చెప్పాలంటే ఈ రోజుల్లో ఈ సమస్య చాలా సర్వ సాధారణం అయిపోయింది. దీని కారణంగా ప్రజలు తమ రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెన్నునొప్పి సమస్య నుంచి ఉపశమనం కోసం మీరు ఏ యోగాసనాలను ప్రయత్నించవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. రోజంతా ఆఫీసులో డెస్క్ దగ్గర కూర్చుని పని చేసే వ్యక్తులు తరచుగా వెన్నునొప్పితో బాధపడుతుంటారు. ఎందుకంటే రోజంతా కూర్చొని పని చేయడం వల్ల శరీరం కదలదు.. పైగా కూర్చునే భంగిమలో తేడా ఉండడం వలన వెన్నునొప్పి మొదలవుతుంది. కొన్నిసార్లు దీనికి కారణం బరువైన వస్తువులను ఎత్తడం కూడా కావచ్చు. అటువంటి పరిస్థితిలో యోగా సహాయం తీసుకోవడం వలన మంచి రిలీజ్ లభిస్తుంది. కొన్ని యోగాసనాలు మీ కండరాలను సడలించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా వెన్నెముక కూడా బలపడుతుంది. ఇది వెన్నునొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. యోగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం కలిగించే కొన్ని యోగాసనాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. భుజంగాసనం భుజంగాసనం చేయడానికి.. మీ పొట్టపై పడుకుని, మీ చేతులను మీ భుజాల దగ్గర ఉంచి, మీ శరీరాన్ని పైకి ఎత్తండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల కండరాలు బలపడతాయి. వెన్నునొప్పి కూడా ఉపశమనం పొందుతుంది. ఈ ఆసనం ప్రతిరోజూ చేయడం వల్ల మీ శరీరం ఫిట్‌గా ఉంటుంది. శలభాసన ఈ ఆసనం వేయడానికి మీ పొట్టపై పడుకుని, మీ కాళ్ళు, ఛాతీ రెండింటినీ పైకి లేపండి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ





శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆసనం నడుము, వీపు, తొడల కండరాలను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలో వశ్యతను పెంచడంలో సహాయపడుతుంది. బాలసనం బాలసనాన్ని చైల్డ్ పోజ్ అని కూడా అంటారు. దీని కోసం ముందుగా నేలపై మోకాళ్లపై కూర్చుని.. ఆపై మీ మోకాళ్లను కొద్దిగా బయటికి విస్తరించండి. మీ శరీరాన్ని ముందుకు వంచి మీ నుదిటిని నేలపై ఉంచండి. మీ చేతులను మీ తొడల దగ్గర ఉంచి ముందుకు చాపండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, వెన్నునొప్పి తగ్గుతుంది. తాడాసనం ఎత్తు పెరగని పిల్లలకు తాడాసనం చాలా మంచిదే అయినప్పటికీ.. మీ నడుములో నొప్పి ఎక్కువగా ఉంటే మీరు కూడా ఈ ఆసనం వేయవచ్చు. దీని కోసం నిటారుగా నిలబడి మీ రెండు చేతులను పైకి లేపండి. తుడుస్తున్నట్లు కల వస్తుందా.. దీని అర్థం ఏమిటో తెలిస్తే ఎగిరిగంతే ఆరోగ్యానికి మేలని తులసి ఆకులు నమిలేస్తున్నారా ఎంత ప్రమాదమో తెలుసా పంచ ముఖి ఆంజనేయస్వామిని ఇలా పూజించండి.. అపజయం మీ దరి చేరదు సృష్టిలో విచిత్రమైన సంఘటన పుట్టిన వెంటనే తల్లిని తినే జీవిఏమిటంటేశవాసన వెన్నునొప్పి నుంచి ఉపశమనం పొందడానికి ఇది సులభమైన మార్గం. దీని కోసం మీరు మీ వీపుపై నేరుగా పడుకుని.. మీ శరీరాన్ని పూర్తిగా వదులుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి, మనసుకు విశ్రాంతినిస్తుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది

# నామమాత్రపు వేతనాలతో పనిచేయించుకోవడం 'శ్రమ దోపిడీయే'

**ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు**

**ఏళ్ల తరబడి తాత్కాలిక ఉద్యోగులుగా కొనసాగించడం సరికాదు**

**సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వ తీరు ఏమాత్రం తగదు**

**ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ ఉత్తర్వులను రద్దు చేసిన న్యాయస్థానం**



ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు హైకోర్టు తీపికబురు చెప్పింది. అదే సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అనుసరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మంజూరైన పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక పద్ధతిలో విద్యావంతులైన యువతను కారుచౌకగా నియమించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నామమాత్రపు జీతాలు ఇస్తూ వారి చేత పనిచేయించుకోవడం ముమ్మాటికీ 'శ్రమ దోపిడీ' కిందకే వస్తుందని ఈ మేరకు హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంలో ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ ఉద్యోగుల సర్వీసులను తక్షణమే క్రమబద్ధీకరించాలని (రెగ్యులరైజ్) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కీలక తీర్పునకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

**శాశ్వత పోస్టుల్లో తాత్కాలిక నియామకాలా? :** వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగుల నియామకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "ప్రభుత్వంలో అనేక పోస్టులు మంజూరై ఉన్నాయి. ఆ ఖాళీలను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలి. కానీ, ప్రభుత్వం అలా చేయడం లేదు. శాశ్వత ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక, పొరుగు సేవలు (ఔట్ సోర్సింగ్), ఒప్పంద (కాంట్రాక్ట్) ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకుంటోంది. ఇలా తాత్కాలికంగా తీసుకున్న ఉద్యోగుల చేత దశాబ్దాలుగా వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయి" అని న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది.

**విద్యావంతులకు తీరని అన్యాయం :** ఉన్నత చదువులు చదివిన యువతకు ప్రభుత్వం తక్కువ వేతనం చెల్లించడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యావంతులకు నామమాత్రపు వేతనాలు ఇవ్వడం దారుణమని వ్యాఖ్యానించింది. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వారు, తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరితే ప్రభుత్వం రకరకాల సాకులు చెబుతోందని ఆక్షేపించింది. ఏళ్లు గడుస్తున్నా వారిని ఇంకా రోజువారీ వేతన ఉద్యోగులుగా చూడటాన్ని తప్పుబట్టింది. "ఏదో ఒకరోజు తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది, తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయి" అని ఆ తాత్కాలిక ఉద్యోగులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారని కోర్టు సానుభూతి వ్యక్తం చేసింది. ఒక సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వం ఓ ఆదర్శవంతమైన యజమానిలా వ్యవహరించాలని, ఇలా శ్రమ దోపిడీకి పాల్పడే తీరు ఏమాత్రం సరికాదని స్పష్టం చేసింది.

**రెండు నెలల్లోగా రెగ్యులరైజ్ చేయాల్సిందే! :** ఈ కేసు విచారణ అనంతరం హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ సుభేందు సామంతలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించడానికి నిరాకరిస్తూ గతంలో ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ ఒక ఉత్తర్వు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం పూర్తిగా రద్దు చేసింది. పిటిషనర్లుగా ఉన్న తాత్కాలిక ఉద్యోగులందరి సర్వీసులను కేవలం రెండు నెలల (60 రోజులు) వ్యవధిలో క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.


**ఈ తీర్పుతో లబ్ధి పొందేది వీరే :** హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో పలువురు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయి. ప్రధానంగా ఈ కింది విభాగాల్లో పనిచేస్తున్న వారికి ప్రయోజనం దక్కనుంది. తెలుగు గంగ ప్రాజెక్ట్‌లో దశాబ్దాలుగా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు, టైపిస్టులు, ఇతర కేడర్ల ఉద్యోగులు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న టైపిస్టులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆఫీసు సబార్డినేట్లు, ట్రేసర్లు, వాచ్‌మెన్లు, డ్రైవర్లు తదితర తాత్కాలిక సిబ్బందికి ఈ తీర్పుతో శాశ్వత ఉద్యోగ హోదా దక్కనుంది.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ పార్టీ కలకలం ఆరుగురికి పాజిటివ్

**గోల్కొండలోని తారామతి బారాదరి రిసార్టులో రాత్రి ఈగల్ టీం తనిఖీలు**

**36 మందికి డ్రగ్స్ కిట్లతో పరీక్షలు జరిపిన పోలీసులు**

**రిసార్ట్ ఈవెంట్‌లో డ్రగ్స్ తీసుకున్నవారిలో ఆరుగురికి పాజిటివ్**



వీకెండ్‌లో హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. గోల్కొండలోని తారామతి బారాదరి రిసార్టులో శనివారం అర్ధరాత్రి తెలంగాణ ఈగల్ టీం నిర్వహించిన తనిఖీల్లో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. శనివారం రోజు తారామతి బారామతి రిసార్టులో 'మోర్ దెన్ ఫ్రెండ్స్' పేరుతో ఓ ప్రైవేట్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చంద్ర అనే వ్యక్తి నిర్వహించినట్లు తెలిసింది. అయితే పర్యాటక ప్రచారంలో భాగంగా ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు వేడుకకు చివరి నిమిషంలో పోలీసులు అనుమతి పొందడానికి ప్రయత్నించారు. కాని వారి నుంచి అనుమతి రాలేదు. అయినప్పటికి కూడా ఈవెంట్ ప్రారంభించారు.

**డ్రగ్ పరీక్షలో ఆరుగురికి పాజిటివ్ :** ఈ పార్టీకి కేవలం మద్యం సేవించడానికి మాత్రమే ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకున్నారు. ఈ ఈవెంట్‌కి దాదాపు 200 మందికి పైగా హాజరయ్యారు. ఈ వేడుకలో కొందరు వ్యక్తులు డ్రగ్స్ సేవిస్తున్నారని తెలంగాణ ఈగల్ టీమ్‌కు సమాచారం అందింది. డ్రగ్స్ వినియోగదారుల సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తులు ఈ పార్టీకి హాజరయ్యారనే సమాచారంతో ఈగల్ టీమ్ డీఎస్పీ భిక్షపతి, స్థానిక గోల్కొండ పోలీసుల సహాయంతో రాత్రి 10 గంటల సమయంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. ఎవరూ తప్పించుకునేందుకు అవకాశం లేకుండా చేసి అనుమానాస్పదంగా సుమారు 36 మందిని డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరుగురికి పాజిటివ్ అని తేలింది. డ్రగ్స్ సేవించినట్లు నిర్ధారణైన వారిలో ఒక యువతి కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు వీలందరిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పాజిటివ్ వచ్చిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. పరం సి నిహార్, ఆశి, అబ్దుల్ సర్వర్, యోగేశ్వర్, జాసన్ అనే వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను ప్రశ్నించిన తరువాత వారిని ఇవాళ న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# స్కూటీ మీద ఉన్న మహిళను 5 కిలోమీటర్ల దూరం లాక్కెళ్లిన డీసీఎం డ్రైవర్

**మాదాపూర్‌లో మైండ్ స్పేస్ వద్ద అర్ధరాత్రి మహిళ మృతి**

**డీసీఎం వాహనం బీభత్సం**

**స్కూటీని ఢీకొట్టి 5 కి.మీల దూరం ఈడ్చుకెళ్లిన డీసీఎం**

**కేసు నమోదు చేసిన పోలీసులు**




హైదరాబాద్‌లో శనివారం అర్ధరాత్రి డీసీఎం వాహనం బీభత్సం సృష్టించింది. స్కూటీని ఢీకొట్టి 5 కి.మీల దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటన రాత్రి మాదాపూర్ పరిధిలో మైండ్ స్పేస్ వద్ద చోటు చేసుకుంది. డీసీఎం వేగంగా వెళ్తూ దంపతులు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టింది. దీంతో ఆ డీసీఎం కింద ఇరుక్కుపోయినా డీసీఎం డ్రైవర్ ఆపకుండా జూబ్లీహిల్స్ వరకూ నడిపాడు. దీన్ని గమనించిన కొందరు యువకులు డీసీఎంను అదుపులోకి తెచ్చారు. అనంతరం డ్రైవర్ పారిపోగా అతని సహాయకుడు పట్టుబడ్డాడు. అనంతరం అక్కడి స్థానికులు సహాయకుడిని చితకబాదారు. ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడటంతో ఏఐజీ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు భర్తకు తీవ్ర గాయాలు, భార్య మృతి చెందినట్లు పేర్కొన్నారు. పోలీసుల వివరాల ప్రకారం ఈ దంపతులు ఇద్దరూ కేరళకు చెందిన అబ్దుల్ బాసిత్ 26 ఏళ్లు. అతని భార్య హనియా 22 ఏళ్లు. వారి స్వగ్రామంలోనే వీరికి రెండేళ్ల క్రితమే వివాహం జరిగింది. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చి మహేశ్వరంలో నివాసం ఉంటున్నారు. భర్త మలబార్ ఫ్యాక్టరీలో ఎక్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జీగా ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిన్న రాత్రి కూకట్‌పల్లిలో సినిమా చూసి స్కూటీపై వస్తుండగా మాదాపూర్ మైండ్‌స్పేస్ గేట్‌కు ముందు ఉన్న అండర్‌పాస్ వద్ద డీసీఎం వాహనం ఢీ కొట్టింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న డీసీఎం డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. అతివేగం, నిర్లక్ష్యానికి ఓ అభాగ్యురాలు బలై కుటుంబానికి అంతులేని ఆవేదనను మిగిల్చింది.

# విదేశాలకు వెళ్లొస్తే అర్చకత్వం గర్భాలయం వెలుపలే

**హైకోర్టు కీలక ఉత్తర్వులు**

**విదేశాలకు వెళ్లొచ్చిన అర్చకులకు గర్భాలయంలో అర్చకత్వానికి అనుమతి లేదు**

**దేవాదాయ శాఖ సర్క్యులర్, శృంగేరి శారదా పీఠం మార్గదర్శకాలను అమలు చేయండి**

**అధికారులకు హైకోర్టు ఆదేశం**



విదేశాలకు వెళ్లొచ్చిన అర్చకులకు గర్భాలయంలో అర్చకత్వానికి అనుమతి లేదని దేవదాయ శాఖ సర్క్యులర్‌ను అమలు చేయాలని హైకోర్ట్ ఆదేశించింది. ఆలయ క్రతువులు, ఉత్సవాలను ఆగమ శాస్త్ర, ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించాల్సి ఉందన్న దేవదాయశాఖ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. దేవస్థానాల ప్రధాన గర్భాలయాల్లోకి విదేశీయానం చేసిన అర్చకుల ప్రవేశంపై హైకోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. విదేశీయానం చేసిన అర్చకులు ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి వీల్లేదంటూ ధార్మిక పరిషత్, శృంగేరి శారదా పీఠం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలని దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు మార్చి 30న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఉత్తర్వులిచ్చారు. ఏవిదేశీయానం చేసిన అర్చకులు గర్భాలయంలోకి ప్రవేశించి దైవానికి పూజాకార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి లేదంటూ దేవదాయశాఖ 2010 నవంబర్ 10న సర్క్యులర్ జారీ చేసిందని విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో పనిచేసే శ్రీచక్ర నవావరణ అర్చన పారాయణదారు సుబ్రహ్మణ్యం హైకోర్టులో తాజాగా వ్యాజ్యం దాఖలు చేశారు. ఇదే విషయమై శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీశ్రీశ్రీ మహాతీర్థ భారతీస్వామి 2024 డిసెంబర్ 20న ప్రామాణిక జారీ చేశారని వీటిని దేవదాయశాఖ అమలు చేయడం లేదని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పూజలు నిర్వహించేందుకు అర్హులు వారే: పిటిషనర్ తరపున న్యాయవాది కెఆర్ శ్రీనివాస్ వాదనలు వినిపించారు. విదేశీయానం చేసిన అర్చకులను ప్రధాన గర్భాలయంలో పూజలు చేసేందుకు అనుమతిస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక క్రమశిక్షణ కలిగిన వంశపారంపర్య అర్చకులు మాత్రమే గర్భాలయంలోకి ప్రవేశించి దైవానికి పూజలు నిర్వహించేందుకు అర్హులని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ధార్మిక పరిషత్ ఇచ్చిన సర్క్యులర్, శారదాపీఠం జారీచేసిన ప్రామాణిక ప్రకారం అర్చకులు విదేశాలకు వెళ్లడానికి అనుమతి లేదన్నారు. ఎవరైన వెళ్లాల్సిందేనని పట్టుబడితే అనుమతి ఇవ్వవచ్చని తిరిగి వచ్చాక ప్రధాన ఆలయ గర్భాలయంలో అర్చకత్వానికి అనుమతించరని వివరించారు. మహాతీర్థ భారతీస్వామి ప్రామాణిక ప్రకారం: విదేశాలకు వెళ్లి తిరిగొచ్చిన అర్చకులకు ఆలయం వెలుపల జరిగే పూజలు, వ్రతాలకు మాత్రమే అనుమతి ఇస్తారన్నారు. మహాతీర్థ భారతీస్వామి జారీ చేసిన ప్రామాణిక ప్రకారం ప్రతిరోజు త్రికాల సంధ్యావందనం, గురు ఉపదేశ మంత్ర జపం, వేద అధ్యయనం, ఆహార నియమాలు, కఠిన ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటించిన వారే గర్భాలయంలోకి ప్రవేశించి పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అర్హులన్నారు. విదేశాలకు వెళ్లినవారు సంప్రదాయాలకు విరుద్ధంగా ముఖ క్షవరం, జుట్టు కత్తిరించుకున్నవారు గర్భాలయంలోకి ప్రవేశించి పూజలు చేయడానికి వీల్లేదని ప్రామాణిక చెబుతోందన్నారు. దేవదాయశాఖ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఆలయ క్రతువులు, ఉత్సవాలను ఆగమ శాస్త్ర, ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించాల్సి ఉందన్నారు. దేవదాయశాఖ తరఫు న్యాయవాది స్పందిస్తూ గతంలో ఇచ్చిన సర్క్యులర్, ప్రామాణికను అనుసరిస్తామన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి దేవదాయశాఖ జారీ చేసిన సర్క్యులర్‌లోని మార్గదర్శకాలు, దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠం ఇచ్చిన ప్రామాణికను పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

# జిహాదీ శిక్షణ కోసం పాకిస్థాన్‌కు, ఐసిస్‌తో సంబంధాలు

**టెర్రర్ లింక్ కేసులో విస్తుపోయే నిజాలు**

**జిహాద్ కోసం ప్రాణాలకు తెగించి దేనికైనా సిద్ధపడ్డామన్న నిందితులు**

**ఏక్యూఐఎస్, ఐసిస్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు అంగీకారం**

**ఉగ్ర లింకుల కేసు దర్యాప్తులో వెలుగులోకి విస్తుపోయే వాస్తవాలు**



జిహాద్ కోసం తాము ప్రాణాలకు తెగించి దేనికైనా సిద్ధపడ్డామని విజయవాడ ఉగ్రమూలాలున్న కేసులో నిందితులు వెల్లడించినట్లు తెలిసింది. ఏక్యూఐఎస్, ఐసిస్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు వీరు అంగీకరించినట్లు సమాచారం. కొన్నిరోజులు ఆగి ఉంటే, తాము జిహాదీ శిక్షణ నిమిత్తం పాకిస్థాన్ వెళ్లే వాళ్లమని చెప్పినట్లు సమాచారం. ఐదురోజుల కస్టడీలో భాగంగా నాలుగో రోజైన నిన్న(శనివారం) రహంతుల్లా షరీఫ్, మహ్మద్ డానిష్, మీర్జా సొహైల్ బేగ్, సైదా బేగం, అబ్దుల్ సలామ్‌ను పోలీసులు, సీఐ సెల్ అధికారులు విచారించారు. ఇంటరాగేషన్‌లో వీరి స్టేట్‌మెంట్లను పోలీసులు రాసుకున్నారు.

**ఏక్యూఐఎస్, ఐసిస్‌తో సంబంధాలు :** జిహాద్ కోసం సన్నాహకంగా విజయవాడకు చెందిన రహంతుల్లా, సొహైల్, డానిష్‌లు కలసి 'అల్ మాలిక్ ఇస్లామిక్ యూత్' పేరుతో ఒక గ్రూపును ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. దీనిపై పోలీసులు లోతుగా ప్రశ్నించారు. అందులోభాగంగా ఏక్యూఐఎస్, ఐసిస్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు వీరు అంగీకరించినట్లు సమాచారం. వీరు శిక్షణ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేందుకూ సిద్ధపడినట్లు వెల్లడించారు. షకూర్ ప్రసంగాలు తమను ఈ దిశగా ప్రేరేపించాయని ఈ ముగ్గురు వివరించారు. ఇజ్రాయెల్ వస్తువులు వాడొద్దంటూ అన్ని ముస్లిం దుకాణాల వద్ద పోస్టర్లు అంటించి, ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ పలువురిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేశామని చెప్పినట్లు సమాచారం.

**వివాహం చేసుకునేందుకు సిద్ధపడ్డాం :** తన భర్త మరణించాడని, ఈ నేపథ్యంలో తోడు కోసం సామాజిక మాధ్యమాల్లో అన్వేషిస్తున్న సమయంలో జిహాదీ భావజాలం ఉన్న కొందరు పరిచయమయ్యారని హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం విచారణలో చెప్పినట్లు తెలిసింది. ఈ ప్రయత్నంలో తనకు ఒకరు పరిచయం అయ్యాడని, వివాహం చేసుకునేందుకు సిద్ధపడ్డామని కానీ అతనికి వయసు ఎక్కువగా ఉండడంతో మనసు మార్చుకున్నానని చెప్పింది. ఇలా తాను ఈ ఉచ్చులో చిక్కుకున్నానని ఆమె వివరించినట్లు సమాచారం.

**జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ :** ఈ కేసు త్వరలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చేతికి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ కేసును విజయవాడ రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు అధికారిగా నగర పశ్చిమ ఏసీపీ దుర్గారావు వ్యవహరిస్తున్నారు. ఐదుగురు నిందితుల కస్టడీ నేడు(ఆదివారం)తో ముగియనుంది. మిగిలిన నిందితులు షాద్‌మాన్ దిల్‌కుష్, లక్కీ అహ్మద్, జీషాన్, మీర్ అసిఫ్ అలీ, షారుఖ్ ఖాన్, ఫయాజ్ ఉర్ రెహ్మాన్ కస్టడీ పిటిషన్‌పై సోమవారం కోర్టులో విచారణకు రానుంది. వీరి కస్టడీతో పాటు హోమ్‌లో ఉన్న మైనర్‌ను కూడా పోలీసులు ప్రశ్నించిన అనంతరం కేసును నగర పోలీసులు జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేయనున్నారు.

# వార్ ఎఫెక్ట్ - హీలియం కొరతతో ఎంఆర్ఐ స్కానింగ్ ఇక కష్టమే!

**హీలియం కొరతతో ఇబ్బందులు**

**ఖతార్ నుంచి నిలిచిపోయిన సరఫరా**

**హీలియం కొరత ఏర్పడితే ఆరోగ్య రంగంపై తీవ్ర ప్రభావం**

**కేంద్రానికి లేఖ రాసిన ఐఆర్ఐఏ**



మనం బైక్ పై నుంచి కిందపడిపోయనప్పుడో, ప్రమాదాలు జరిగినప్పుడో, శారీరంలో ఏమైనా దెబ్బలు తగిలాయో తెలుసుకునేందుకు స్కానింగ్ లాంటివీ తీయాల్సి వస్తుంది. మరి ఆ స్కానింగ్‌కి చేయాలంటే ఎంఆర్ఐ యంత్రం వినియోగించాల్సిందే. దీని ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కచ్చితమైన ఫలితాలు వెల్లడవుతాయి. మరి ఆ యంత్రాలు పని చేయాలంటే అందులో హీలియం నింపాలి. కాని గత నెల నుంచి ఇరాన్ యుద్ధ కారణంగా గ్యాస్ సరఫరాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఖతార్ నుంచి భారత్‌కు హీలియం దిగుమతులు కూడా ఆగిపోయాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఎంఆర్ఐ స్కానింగ్ పరీక్షలు చేయడం లేదు.

**ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు :** సూపర్ కండక్టింగ్ ఎంఆర్ఐ యంత్రాల్లో కీలకమైన హీలియంను ఈ దేశం నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం. అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధంతో దిగుమతులు లేకపోవడంతో ఎంఆర్ఐ యంత్రాలు ముఖ్యమైన మెడికల్ టెస్టులు ఎలా చేస్తాయనే సందేహం వ్యక్తమవుతోంది. దీనిలో మెదడుతో పాటు శరీరంలోని కీలక అవయవాల్లో ఏదైనా సమస్య తలెత్తితే మ్యాగ్నెటిక్ రిజోనెన్స్ ఇమేజింగ్ స్కానింగ్ ద్వారా వైద్యులు రోగ నిర్ధారణ చేస్తారు. వివిధ రకాల క్యాన్సర్లు, నరాల సమస్యలను గుర్తించేందుకు ఎంఆర్ఐ పరీక్ష ఎంతో అవసరం.

**అర్జెంటీనా నుంచి దిగుమతి :** ఈ యంత్రంలో పరీక్షలు చేసినప్పుడు కచ్చితమైన ఫలితాలు రావాలంటే అందులో అయస్కాంతాలు మైనస్ 269 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద చల్లబడాలి. ఇది కేవలం లిక్విడ్ హీలియంతోనే సాధ్యమవుతుంది. హీలియం కొరత ఏర్పడితే ఆరోగ్య రంగంపై తీవ్రంగా ప్రభావం పడుతుందని దిల్లీకి చెందిన ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ కేంద్రానికి లేఖ రాసింది. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా అర్జెంటీనా నుంచి దిగుమతి చేసుకోవాలని కేంద్రం ఆలోచిస్తున్నా కూడా అది ఇప్పటికిప్పుడు అంత సులువు కాదు .

**రెండు రకాల యంత్రాలు :** సూపర్ కండక్టింగ్ ఎంఆర్ఐ యంత్రాల్లో లిక్విడ్ హీలియంతో కాయిల్స్ చల్లబడతాయి. 1.5 టెస్లా నుంచి 2 టెస్లాల సామర్థ్యంతో ఉండే ఇది ఫలితాలను ఇస్తుంది. హీలియం వినియోగించకుండా పనిచేసేవి పర్మనెంట్ మ్యాగ్నెట్ ఎంఆర్ఐ. దీనిలో 0.3 టెస్లా సామర్థ్యంతో ఉండే వీటిని ఎముకలు తదితర భాగాలను పరీక్షించేందుకు ప్రాథమిక పరీక్షల కోసం వినియోగిస్తారు. మొత్తం 100 ఎంఆర్ఐ యంత్రాలు ఉన్నట్టు అంచనా : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కలిపి సుమారు 100 వరకు ఎంఆర్ఐ యంత్రాలున్నాయని అంచనా. మరి ఇవన్నీ సమర్థంగా ఫలితాలను వెల్లడించాలంటే అందులో తగిన మోతాదులో హీలియం ఉండాలి. ఈ యంత్రాల్లో ఒకసారి నింపితే సుమారుగా 2 సంవత్సరాల వరకు అది పని చేస్తుంది. రాష్ట్రంలోని ఇప్పటికే 10 శాతం యంత్రాల్లో హీలియం నిల్వలు తగ్గాయని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాదు కొన్ని కేంద్రాలు మూత పడ్డా ఆశ్చర్యం పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో ఒక్కో పరీక్ష ఖరీదు ఆసుపత్రులకు తగ్గట్టుగా రూ. ఆరు వేల నుంచి రూ. 9 వేల వరకు ఉంది. ఈ కొరత కారణంగా ధరలను మరింత పెంచితే అంతిమంగా భారం రోగులపై పడనుంది. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం హీలియం సమస్య రాదని, ఇటీవల ఏర్పాటు చేసిన 90 శాతం పైగా యంత్రాలు కొత్తవేనని, అన్ని చోట్ల ఎంఆర్ఐ పరీక్షలు నడుస్తున్నాయని వైద్యులు స్పష్టం చేశారు.

# బంగారం ధరలకు కొత్త సవాల్

## బిట్ కాయిన్ ఈటీఎఫ్‌ల ముందు వేస్ట్ అంటున్న నిపుణులు

### కారణం ఏంటంటే



బ్లూమ్‌బెర్గ్ ఇంటెలిజెన్స్ విశ్లేషకులు ఆర్థిక మార్కెట్లలో ఒక చారిత్రాత్మక మార్పును అంచనా వేస్తున్నారు. రాబోయే కాలంలో ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్ విభాగంలో నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల పరంగా బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లు.. సాంప్రదాయ గోల్డ్ ఈటీఎఫ్‌లను అధిగమిస్తాయని ప్రముఖ విశ్లేషకుడు జేమ్స్ సెఫార్ట్ పేర్కొన్నారు. పెట్టుబడిదారుల ప్రవర్తనలో వస్తున్న మార్పులు, ఆధునిక పోర్ట్‌ఫోలియోలలో డిజిటల్ ఆస్తుల ప్రాధాన్యత పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు.బంగారం దశాబ్దాలుగా సురక్షితమైన పెట్టుబడిగా, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక రక్షణ కవచంగా గుర్తింపు పొందింది. అయితే బంగారం ఆకర్షణ కేవలం ఈ ఒక్క 'విలువ నిధి' అనే సిద్ధాంతంపైనే ఆధారపడి ఉండగా, బిట్‌కాయిన్ మాత్రం పెట్టుబడిదారులకు బహుముఖ ప్రయోజనాలను అందిస్తోంది. దీనిని కేవలం డిజిటల్ బంగారంగానే కాకుండా, ఒక సాంకేతిక వృద్ధి ఆస్తిగా, ఇతర ఆస్తులతో తక్కువ సహసంబంధం కలిగిన పోర్ట్‌ఫోలియో వైవిధ్యకారిగా కూడా పరిగణిస్తున్నారు.మార్చి 2025 నాటి గణాంకాలు ఈ మార్పును మరింత స్పష్టం చేస్తున్నాయి. ఆ నెలలో యూఎస్ గోల్డ్ ఈటీఎఫ్‌ల నుండి పెట్టుబడిదారులు సుమారు 2.92 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకోగా, అదే సమయంలో కొత్తగా వచ్చిన స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లలోకి 1.32 బిలియన్ డాలర్ల నికర పెట్టుబడులు వచ్చాయి.బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, పెట్టుబడిదారులు అధిక వృద్ధి కోసం డిజిటల్ ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారని ఈ వ్యత్యాసం నిరూపిస్తోంది. బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లు ఈటీఎఫ్‌లను అధిగమించడానికి ప్రధానంగా యువతరం ఆలోచనా ధోరణి తోడ్పడుతోంది. వీరు భౌతిక బంగారం కంటే డిజిటల్ ఆస్తులను ఎక్కువగా విశ్వసిస్తుండటంతో, రాబోయే దశాబ్దాల్లో పెద్ద ఎత్తున నిధులు బిట్‌కాయిన్ వైపు మళ్ళే అవకాశం ఉంది.బంగారం ధర ఈ వారం ఎంత పెరిగిందో తెలుసా.. రూపాయి పైనే పెట్టుబడిదారుల ఆశలు.. ఎందుకంటే.బంగారం ధర ఈ వారం ఎంత పెరిగిందో తెలుసా.. రూపాయి పైనే పెట్టుబడిదారుల ఆశలు.. ఎందుకంటే..నియంత్రణపరమైన పరిణామాలు కూడా ఈ వృద్ధికి కీలకమైన మలుపుగా నిలిచాయి. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ నుండి స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లకు లభించిన ఆమోదం, సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించింది. భౌతిక బంగారంతో పోలిస్తే బిట్‌కాయిన్‌ను బదిలీ చేయడం, భద్రపరచడం, విభజించడం చాలా సులభం కావడం మరో అదనపు బలం.కొంతమంది నిపుణులు 2026 నాటికి బంగారం ధరలు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నప్పటికీ, ఆ సమయంలో కూడా బిట్‌కాయిన్ మెరుగైన పనితీరును కనబరచగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. బంగారం ధర పెరగడం వల్ల కలిగే చర్చ సహజంగానే బిట్‌కాయిన్ వైపు కూడా దృష్టిని మళ్ళిస్తుంది.ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పోర్ట్‌ఫోలియో నిర్మాణం మారుతున్న తరుణంలో, ఒకప్పుడు కేవలం మాత్రమే పోషించిన వైవిధ్యీకరణ పాత్రను ఇప్పుడు బిట్‌కాయిన్ కూడా పంచుకుంటోంది. గోల్డ్ ఈటీఎఫ్‌లు ఇంకా భారీ మార్కెట్ వాటాను కలిగి ఉన్నప్పటికీ, బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల వృద్ధి వేగం చూస్తుంటే ఆర్థిక ప్రపంచంలో ఒక కొత్త శకం మొదలైందని స్పష్టమవుతోంది.ఈ మార్పు కేవలం ఒక ధోరణి మాత్రమే కాదు, ఇది పెట్టుబడి ప్రపంచంలో వస్తున్న ప్రాథమిక మార్పుకు ఒక బలమైన సంకేతం. తక్కువ సహసంబంధం ఉన్న ఆస్తులను చేర్చుకోవడం ద్వారా రిస్క్ తగ్గించుకోవాలనుకునే పెట్టుబడిదారులకు బిట్‌కాయిన్ ఇప్పుడు ఒక అనివార్యమైన ఎంపికగా మారుతోంది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# ఇరాన్ యుద్ధం వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు

## ఇండియా మీద దాడులు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు

భారతదేశం- పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరోసారి ముదిరాయి. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు ఇరు దేశాల మధ్య కలకలం రేపుతున్నాయి. ఇటీవల ఒక అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అవసరమైతే పాకిస్థాన్ సైన్యం భారత్‌లోకి ప్రవేశించి దాడులు చేస్తుందని వ్యాఖ్యానించారు.పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తన ప్రసంగంలో భారత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సరిహద్దు దాటి వచ్చి దాడులు చేస్తామంటూ భారత నేతలు చేస్తున్న ప్రకటనలను ఆయన ప్రస్తావిస్తూ.. పాకిస్థాన్ కూడా అదే స్థాయిలో స్పందించగలదని హెచ్చరించారు. భారత్ గనుక మా భూభాగంలోకి చొరబడాలని ప్రయత్నిస్తే, మేము కూడా వారి దేశంలోకి ప్రవేశించి దాడులు చేయడానికి వెనుకాడం అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికలపై చర్చనీయాంశంగా మారాయి.గత కొంతకాలంగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఉగ్రవాదంపై కఠినమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు అవతలి నుండి ఉగ్రవాదులు భారత్‌లో అశాంతిని సృష్టించాలని చూస్తే..




వారిని వారి స్వస్థలాల్లోనే (పాకిస్థాన్‌లోనే) అంతం చేస్తామని భారత్ స్పష్టం చేసింది. గతంలో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులను ఉదహరిస్తూ భారత్ తన ఆత్మరక్షణ హక్కును నొక్కి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ రక్షణ మంత్రి నుండి ఈ విధమైన ప్రతిస్పందన వచ్చింది.పాకిస్థాన్ మంత్రి చేసిన ఈ 'దుందుడుకు' వ్యాఖ్యలను రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కొందరు భావిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ మరియు అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో కూడా పాకిస్థాన్‌కు ఉద్రిక్తతలు ఉన్న నేపథ్యంలో, భారత్‌ను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం వారి అంతర్గత రాజకీయ అవసరంగా కనిపిస్తోంది.కాల్పుల విరమణపై ఇరాన్ కీలక నిర్ణయం.. ట్రంప్ ప్రతిపాదనను తిరస్కరించిన టెహ్రాన్..అమెరికా యుద్ధ విమానం కూల్చివేతకాల్పుల విరమణపై ఇరాన్ కీలక నిర్ణయం.. ట్రంప్ ప్రతిపాదనను తిరస్కరించిన టెహ్రాన్..అమెరికా యుద్ధ విమానం కూల్చివేతపాకిస్థాన్ మంత్రి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ గట్టిగా స్పందించింది. పాకిస్థాన్ తన భూభాగం నుండి సాగుతున్న ఉగ్రవాదాన్ని అరికట్టడంపై దృష్టి పెట్టాలని, పొరుగు దేశాలపై ఇలాంటి నిరాధారమైన హెచ్చరికలు చేయడం మానుకోవాలని సూచించింది. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ శాంతి మంత్రాన్ని పఠించడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని భారత్ విమర్శించింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో, పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు దక్షిణాసియాలో అశాంతికి దారితీసేలా ఉన్నాయి. చమురు ధరల పెరుగుదల, విదేశీ మారక నిల్వల తగ్గుదల వంటి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఇరు దేశాల మధ్య ఇటువంటి వాగ్వాదం అంతర్జాతీయ మార్కెట్లపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సింది పోయి, ఇలాంటి కఠిన నిర్ణయాల గురించి మాట్లాడటం ఆందోళన కలిగించే అంశంగా మారింది.

# కొత్త లేబర్ కోడ్స్.. గ్రాట్యుటీ అర్హతలో భారీ మార్పులు

## 5 ఏళ్లకు బదులుగా ఏడాదికే

భారతదేశంలో కార్మిక సంక్షేమ దిశగా ప్రభుత్వం ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. నవంబర్ 2025లో అమలులోకి వచ్చిన కొత్త కార్మిక చట్టాలు గ్రాట్యుటీ నిబంధనలలో సమూల మార్పులను తీసుకువచ్చాయి. గతంలో ఒక ఉద్యోగి గ్రాట్యుటీ పొందాలంటే కనీసం ఐదేళ్ల నిరంతర సేవ తప్పనిసరిగా ఉండాలి అనే నిబంధన ఉండేది, కానీ కొత్త మార్పుల ప్రకారం ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం తర్వాతే ఈ ప్రయోజనాన్ని పొందే అవకాశం కలిగింది.సాధారణంగా గ్రాట్యుటీ అనేది ఒక ఉద్యోగి ఒక సంస్థకు అందించిన దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా, పదవీ విరమణ సమయంలో లేదా ఉద్యోగం వదిలివేసేటప్పుడు యజమాని ఇచ్చే ఆర్థిక బహుమతి. చట్టం ప్రకారం, పది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులున్న ప్రతి సంస్థ తన అర్హులైన ఉద్యోగులకు ఈ మొత్తాన్ని చెల్లించడం తప్పనిసరి.ఈ కొత్త నిబంధనలు నవంబర్ 21, 2025 నుండి అధికారికంగా అమలులోకి వచ్చాయి. ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో స్పష్టం చేసిన ప్రకారం, ఈ తేదీ తర్వాత కొత్తగా విధుల్లో చేరిన ఉద్యోగులకు మాత్రమే ఒక సంవత్సరం నిబంధన వర్తిస్తుంది. అయితే, ఈ ఒక సంవత్సరం గ్రాట్యుటీ సౌకర్యం ఉద్యోగులందరికీ ఒకేలా వర్తించదు. ప్రధానంగా నిర్ణీత కాలం పని చేసేవారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈ మార్పు పెద్ద ఊరటనిస్తుంది.ఒక రాతపూర్వక ఒప్పందం ప్రకారం నిర్దిష్ట కాలం పాటు పనిచేసే వీరికి, వారు పనిచేసిన కాలానికి అనుగుణంగా అంటే దామాషా పద్ధతిలో గ్రాట్యుటీని లెక్కిస్తారు. కానీ, రెగ్యులర్ లేదా శాశ్వత ఉద్యోగులు గ్రాట్యుటీ క్లెయిమ్ చేయాలంటే ఇప్పటికీ సాధారణంగా ఐదేళ్ల సేవ పూర్తి చేయాల్సి ఉంటుంది. కేవలం ఉద్యోగి మరణించినా లేదా వైకల్యానికి గురైనా మాత్రమే ఈ ఐదేళ్ల నిబంధన నుండి మినహాయింపు ఉంటుంది. గ్రాట్యుటీ రూల్స్‌లో బిగ్ చేంజ్.. ఏడాది సర్వీస్‌కే డబ్బులు.. కానీ, ఆ కండిషన్ తప్పనిసరి! గ్రాట్యుటీ రూల్స్‌లో బిగ్ చేంజ్.. ఏడాది సర్వీస్‌కే డబ్బులు.. కానీ, ఆ కండిషన్ తప్పనిసరి!గ్రాట్యుటీ లెక్కింపు విధానంలో కూడా ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొత్త చట్టం ప్రకారం.. గ్రాట్యుటీ అనేది ఉద్యోగి యొక్క 'వేతనం'పై ఆధారపడి ఉంటుంది. ఇక్కడ వేతనం అంటే కేవలం బేసిక్ పే మాత్రమే కాకుండా, మూల వేతనం, కరువు భత్యం , రిటైనింగ్ అలవెన్స్‌ల కలయికగా




పరిగణిస్తారు. ముఖ్యంగా, ఒక ఉద్యోగి యొక్క మొత్తం జీతం లో ఈ వేతనం కనీసం 50 శాతం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.దీనివల్ల గతంలో తక్కువ బేసిక్ పే ఉండి, ఇతర భత్యాలు ఎక్కువగా పొందిన ఉద్యోగులకు ఇప్పుడు అందే మొత్తం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఈ సంస్కరణలు లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతను కల్పించడమే కాకుండా, వారి పదవీ విరమణానంతర జీవితానికి ఆర్థిక భరోసానిస్తాయి.

# సముద్రం మధ్యలో టోల్ గేట్! ప్రపంచానికి ఇరాన్ షాక్!



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ప్రత్యేక పన్నులు విధించడంతో పాటు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు చెందిన నౌకలను పూర్తిగా నిషేధిస్తూ ఇరాన్ పార్లమెంటరీ సెక్యూరిటీ కమిటీ కొత్త మేనేజ్మెంట్ ప్లాన్‌ను ఆమోదించింది. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చమురు, సహజ వాయువు ధరలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.అమెరికా, ఇజ్రాయెల్ నౌకలపై నిషేధంఇరాన్ ప్రకటించిన కొత్త ప్రణాళిక ప్రకారం.. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలతో పాటు ఇరాన్‌పై ఏకపక్షంగా ఆంక్షలు విధించిన ఏ దేశపు నౌకనైనా ఈ మార్గం గుండా వెళ్లనివ్వరు. ఈ జలసంధిపై తన సార్వభౌమాధికారాన్ని చాటుకోవడమే కాకుండా, ఓమన్ దేశంతో కలిసి ఒక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ఇరాన్ భావిస్తోంది. దీనివల్ల పశ్చిమ దేశాలకు ఇంధన రవాణా మరింత కష్టతరం కానుంది.భారత్‌పై ప్రభావం, ఇటీవలి సంక్షోభంప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురు , ఎల్‌పీజీ లో సుమారు 20% ఈ హార్ముజ్ జలసంధి ద్వారానే వెళుతుంది. కొద్దిరోజుల క్రితం ఇరాన్ ఈ మార్గాన్ని పాక్షికంగా మూసివేయడంతో భారతదేశంలో గ్యాస్ కొరత ఏర్పడింది. మన దేశం దిగుమతి చేసుకునే ఎల్‌పీజీలో 90% ఈ మార్గం నుండే వస్తుంది. దీనివల్ల సామాన్య ప్రజల నుండి హోటల్ యజమానుల వరకు అందరూ ఇబ్బంది పడ్డారు. అయితే, ఇటీవల నందాదేవి, శివాలిక్ వంటి నౌకలకు ఇరాన్ అనుమతి ఇవ్వడంతో భారత్‌లో పరిస్థితి కొంతవరకు సర్దుమణిగింది.కొత్తగా 'టోల్' సిస్టమ్ అమలుఇరాన్ ఇప్పుడు ఈ జలసంధి గుండా వెళ్లే నౌకల భద్రత, పర్యావరణ పరిరక్షణ పేరుతో భారీగా పన్నులు వసూలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల అంతర్జాతీయంగా రవాణా ఖర్చులు పెరిగి, చివరికి వినియోగదారులపై పెట్రోల్, డీజిల్ ధరల భారం పడే ప్రమాదం ఉంది. సముద్ర భద్రతను మెరుగుపరుస్తామని ఇరాన్ చెబుతున్నప్పటికీ, ఇది ఇతర దేశాలపై ఒత్తిడి పెంచే వ్యూహమని విశ్లేషకులు భావిస్తున్నారు.మొత్తంగా చెప్పాలంటే ఈ పరిస్థితుల నేపథ్యంలో, అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న ఈ మార్పులు సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా ఉన్నాయి. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల్లో ఉద్రిక్తతలు పెరిగితే, అది కేవలం నౌకల ప్రయాణానికి మాత్రమే పరిమితం కాకుండా.. గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడానికి, నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు అధికం కావడానికి దారితీస్తుంది. ఇరాన్ తీసుకున్న ఈ 'టోల్ టాక్స్' నిర్ణయం వల్ల ముడి చమురు ధరలు పెరిగితే, మన దేశంలో పెట్రోల్ మరియు డీజిల్ రేట్లు మళ్ళీ భగ్గుమనే ప్రమాదం ఉంది. అందుకే, గ్లోబల్ మార్కెట్‌లో జరిగే ప్రతి చిన్న మార్పు కూడా మన వంటగది బడ్జెట్‌ను తలకిందులు చేసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైంది.

# కాల్పుల విరమణపై ఇరాన్ కీలక నిర్ణయం

## ట్రంప్ ప్రతిపాదనను తిరస్కరించిన టెహ్రాన్..అమెరికా యుద్ధ విమానం కూల్చివేత

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు ఇప్పుడు అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. అమెరికా - ఇరాన్ మధ్య దౌత్యపరమైన చర్చలు విఫలం కావడమే కాకుండా, క్షేత్రస్థాయిలో సైనిక ఘర్షణలు మొదలైనట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం.. ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దేందుకు అమెరికా ప్రతిపాదించిన 48 గంటల కాల్పుల విరమణను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.అమెరికా తన ప్రతిపాదనను ఒక అజ్ఞాత మూడవ దేశం ద్వారా బుధవారం నాడు ఇరాన్‌కు పంపినట్లు సమాచారం. అయితే, టెహ్రాన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించడం ద్వారా తన పట్టుదలను ప్రదర్శించింది. ఇరాన్ యొక్క పాక్షిక అధికారిక సంస్థ 'ఫార్స్ న్యూస్' ఈ విషయాన్ని ధృవీకరించగా.. అల్ జజీరా వంటి అంతర్జాతీయ సంస్థలు దీనిని ప్రముఖంగా ప్రచురించాయి. మధ్యవర్తిత్వం వహించిన దేశం పేరు బయటకు రానప్పటికీ, చర్చల ద్వారా శాంతిని నెలకొల్పే ప్రయత్నాలు ప్రస్తుతానికి నిలిచిపోయాయని స్పష్టమవుతోంది.ఈ ఉద్రిక్తతల నడుమ ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ గగనతలంపై అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్ కూల్చివేయబడింది. బ్రిటన్‌లోని ఆర్ఏఎఫ్ లేకెన్‌హీత్ స్థావరానికి చెందిన ఈ విమానాన్ని ఇరాన్ దళాలు కూల్చివేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ రకమైన విమానంలో సాధారణంగా ఇద్దరు సిబ్బంది (పైలట్, ఆయుధ వ్యవస్థల అధికారి) ఉంటారు.ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..సిఎన్ఎన్ నివేదిక ప్రకారం.. కూలిపోయిన విమానంలోని ఒక సిబ్బంది సభ్యుడిని అమెరికా సైన్యం సురక్షితంగా రక్షించింది. ప్రస్తుతం అతను అమెరికా రక్షణలో చికిత్స పొందుతున్నాడు. అయితే, రెండో సిబ్బంది సభ్యుడి పరిస్థితిపై ఇంకా స్పష్టత రాలేదు. టెహ్రాన్ నుండి సుమారు 470 కిలోమీటర్ల



దూరంలో ఉన్న ఖుజెస్తాన్ ప్రావిన్స్‌లోని కరూన్ నది సమీపంలో ఈ విమానం కూలిపోయింది. ఇరాన్ మీడియా ఈ ఘటనకు సంబంధించిన శకలాల ఫోటోలను, వీడియోలను విడుదల చేసింది. అందులో హెలికాప్టర్లు తక్కువ ఎత్తులో ఎగురుతూ గాలింపు చర్యలు చేపడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఈ ఘటనపై అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) లేదా వైట్ హౌస్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇరాన్ గగనతలంపై ఒక అమెరికా యుద్ధ విమానం కూల్చివేయబడటం ఇదే మొదటిసారి అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య నేరుగా యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోంది. ఒకవైపు చమురు ధరలు పెరుగుతుండటం, మరోవైపు ఇలాంటి సైనిక ఘర్షణలు చోటుచేసుకోవడం ప్రపంచ మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. ఏప్రిల్ నెల గడిచే కొద్దీ ఈ ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయోనన్న భయం పెట్టుబడిదారులలో వ్యక్తమవుతోంది.

# వార్ ఎఫెక్ట్ భారీగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర ఎంతంటే

వాణిజ్య ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర పెంపు- వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.195 పెంపు దిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 2,078 పశ్చిమాసియా యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావం భారత్‌పై పడుతోంది. వాణిజ్య వినియోగానికి సంబంధించిన 19 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధరలను ప్రభుత్వ చమురు సంస్థలు భారీగా పెంచాయి. సిలిండర్‌పై రూ.195.50 మేర పెంచాయి. అయితే ఈ పెంచిన ధరలు బుధవారం నుంచి అమల్లోకి వస్తాయి. అయితే గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు.హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభావంఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) వెబ్‌సైట్ ప్రకారం, దిల్లీలో 19 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.195.50 పెరిగి రూ.2,078.50కు చేరింది. కోల్‌కతాలో మరింతగా రూ.218 పెంపు నమోదైంది. గత మార్చి 1న కూడా వాణిజ్య సిలిండర్‌పై రూ.114.50 పెరిగింది. ఈ ధరల పెంపు ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, పరిశ్రమలపై ప్రభావం చూపనుంది. వాణిజ్య రంగానికి చెందిన వ్యయాలు పెరగడంతో ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు. ఇదే సమయంలో 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధర రూ.51 పెరిగి రూ.549కు చేరింది.గృహ వినియోగదారులకు ఉపశమనంఅయితే గృహ వినియోగదారులకు ప్రస్తుతం ఎలాంటి మార్పులు చేయలేదు. 14.2 కిలోల గృహ వంటగ్యాస్ సిలిండర్ ధర దిల్లీలో రూ.913గానే కొనసాగుతోంది. మార్చి 7న రూ.60 పెంపు తర్వాత ఇది స్థిరంగా ఉంది.పెట్రోల్, డీజిల్ ధరలు యథాతథంఇక దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పు లేదు. దిల్లీలో పెట్రోల్ లీటరు రూ.94.72, డీజిల్ రూ.87.62 వద్ద కొనసాగుతున్నాయి. గత ఏడాది మార్చిలో తగ్గింపు తర్వాత ఇవి



స్థిరంగా ఉన్నాయి.ఎల్‌పీజీ సిలిండర్ ధరలను ఎలా, ఎక్కడ చెక్ చేయవచ్చుఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్, హిందూస్తాన్ పెట్రోలియంవంటి ప్రభుత్వ చమురు సంస్థలు ప్రతి నెల మొదటి తేదీన అంతర్జాతీయ మార్కెట్ ధరలు, కరెన్సీ మార్పిడి రేట్ల ఆధారంగా ధరలను సవరించాయి. ఎల్‌పీజీ సిలిండర్ అసలు ధరలను తెలుసుకోవాలనుకుంటే ఇండియన్ ఆయిల్ అధికారిక చూడవచ్చు. ఇదే వెబ్‌సైట్‌లో ఎల్‌పీజీ ధరలతోపాటు, జెట్ ఫ్యూయెల్, ఆటో గ్యాస్, కిరోసిన్ మొదలైన ఇంధనాల ధరలను కూడా తెలుసుకోవచ్చు.భారీగా పెరిగా విమాన ఇంధనం-ఏటీఎఫ్ ధరలుఇదిలా ఉండగా బుధవారం నుంచి ప్రధాన మెట్రోల నగరాల్లో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా పెంచారు. దిల్లీ ఏటీఎఫ్ ధర ఇప్పుడు కిలోలీటరుకు రూ. 2,07,341.22గా ఉండగా, కోల్‌కతాలో ఇది కిలోలీటరుకు రూ. 2,05,953.33గా ఉంది. ముంబయిలో రూ. 1,94,968.67, చెన్నైలో కిలోలీటరుకు రూ. 2,14,597.66గా నమోదయ్యాయి. పెరుగుతున్న ప్రపంచ ముడి చమురు ధరలకు



అనుగుణంగా ఈ పెరుగుదల ఉంది. దీంతో మొత్తం విమానయాన రంగంపై ప్రభావం చూపుతోంది.ప్రభుత్వం భరోసాఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా ఇంధన సరఫరాలో ఎలాంటి లోటు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకులు సాధారణంగా పనిచేస్తున్నాయని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ప్రచారంలో ఉన్న వదంతులను నమ్మి కొనుగోళ్లు చేయొద్దని పౌరులకు సూచించింది.పశ్చిమాసియాలో యుద్ధం మొదలై నెలరోజులు దాటినా ఉద్రిక్తత పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి. పరస్పర దాడులతో దద్దరిల్లుతోంది. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులు చేస్తున్నాయి. మరోవైపు ఇరాన్ కూడా ఏ మాత్రం తగ్గడం లేదు. దాడులతో ప్రతిస్పందిస్తోంది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి వద్ద సరఫరా అంతరాయం వల్ల అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరిగాయి. దీని ప్రభావం ఎల్‌పీజీ ధరలపై పడింది.



## దుమ్మురేపిన 'రాకాస' ఫస్ట్ డే కలెక్షన్స్
## సంగీత్ శోభన్ హారర్ కామెడీకి పాజిటివ్ టాక్

యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ రాకాస థియేటర్లలో మంచి స్పందనను అందుకుంటోంది. విడుదలైన మొదటి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేసింది. ప్రీమియర్స్‌తో కలిపి 'రాకాస' చిత్రం వరల్డ్‌వైడ్‌గా సుమారు రూ.5.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో మాత్రమే రూ.2.60 కోట్ల నెట్ కలెక్షన్స్ నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తొలి రోజు థియేటర్లలో 36 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సినిమాకు వస్తున్న స్పందనపై నిర్మాత నిహారిక కొణిదెల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది అని తెలిపారు. ఇటీవల మూవీ టీం సక్సెస్ మీట్ నిర్వహించి విజయోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో సంగీత్ శోభన్, నయన్ సారికతో పాటు గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్రామంలో ఉన్న ఓ పాడుబడిన కోటలో వందల ఏళ్లకు ఒకసారి మేల్కొనే రాక్షసుడు కథకు కేంద్రబిందువుగా ఉంటుంది. గ్రామస్తులు నమ్మే ఆచారం ప్రకారం... ఆ రాక్షసుడికి బలి ఇస్తే గ్రామం క్షేమంగా ఉంటుందని విశ్వసిస్తారు. ఈ క్రమంలో హీరో వీరు (సంగీత్ శోభన్)ను కోటలోకి పంపే పరిస్థితి వస్తుంది. అతను ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడతాడు? అతని స్నేహితులు ఎలా సహాయపడతారు? అన్నది కథలో ఆసక్తికరంగా మలిచారు. రాకాస చిత్రం హారర్ -- కామెడీ మిశ్రమంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఫస్ట్ డే నుంచే మంచి వసూళ్లు సాధించిన ఈ సినిమా... వీకెండ్‌లో మరింత జోరు చూపించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## మృణాల్, అడివిశేష్‌లకు సంకెళ్లు, పోలీస్ వ్యాన్‌లో ఎంట్రీ.. 'డెకాయిట్' వినూత్న ప్రమోషన్స్!

టాలెంటెడ్ హీరో అడివి శేష్, బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ ప్రాజెక్ట్ 'డెకాయిట్' ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సాధారణంగా సినిమా ఈవెంట్లకు హీరో హీరోయిన్లు ఎంతో స్టైలిష్‌గా కార్లలో దిగుతారు. కానీ, 'డెకాయిట్' టీమ్ మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా ప్లాన్ చేసింది. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో పాటు హీరో అడివి శేష్‌లను ఒక పోలీస్ వ్యాన్‌లో, చేతులకు సంకెళ్లు (ఝఅంఎఛటటం) వేసి తీసుకువచ్చారు. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పోలీస్ పాత్రలో నటిస్తుండగా అతడే మృణాల్‌ని సంకెళ్లతో వ్యాన్ దింపి ఈవెంట్ వేదికపైకి నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. మొదట ఇది చూసిన మీడియా ప్రతినిధులు, అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అయితే సినిమా కథాంశం నేర ప్రపంచం, రివెంజ్ డ్రామా చుట్టూ తిరుగుతుండటంతో.. మూవీ థీమ్‌కు తగ్గట్టుగానే ఈ వెరైటీ పబ్లిసిటీ స్టంట్‌ను ప్లాన్ చేశారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# హీరో నుంచి డైరెక్టర్‌గా కిరణ్ అబ్బవరం కొత్త ప్రయాణం...
## 'రియాలిటీ'తో ట్రిపుల్ రోల్‌కు రెడీ!



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఆస్వాదిస్తున్నారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని పెంచుకున్న ఈ హీరో... ఇప్పుడు షాకింగ్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల 'క', 'కె-ర్యాంప్' సినిమాలతో మంచి విజయాలు అందుకున్న కిరణ్ అబ్బవరం... తన మార్కెట్‌ను గణనీయంగా పెంచుకున్నారు. ఈ విజయాల తర్వాత నిర్మాతలు ఆయనకు రూ.10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఇలాంటి భారీ ఆఫర్లను పక్కనబెట్టి... తనలోని దర్శకుడిని బయటకు తీసుకురావాలని కిరణ్ నిర్ణయించుకోవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం జనరేషన్‌కు తగ్గ కథతో 'రియాలిటీ' అనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేసుకున్న కిరణ్ అబ్బవరం... ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గతంలో షార్ట్ ఫిలిమ్స్ చేసిన అనుభవంతో ఇప్పుడు ఫుల్ లెంగ్త్ మూవీకి రెడీ అయ్యారు. ఈ సినిమా మే 2026లో షూటింగ్ ప్రారంభం కానుండగా... దీపావళి కానుకగా నవంబర్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కేవలం నటుడిగానే కాదు... నిర్మాతగా కూడా కిరణ్ ఫుల్ బిజీగా ఉన్నారు. తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్న 'తిమ్మరాజుపల్లె టీవీ' సినిమా ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక వెండితెరతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడా తన ముద్ర వేసేందుకు కిరణ్ ప్రయత్నిస్తున్నారు. ప్రముఖ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం రూపొందుతున్న వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. 'రియాలిటీ' సినిమాతో కిరణ్ అబ్బవరం ఒకేసారి నటుడు, దర్శకుడు, నిర్మాతగా మూడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నిర్ణయం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, కిరణ్ అబ్బవరం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశం ఉంది. 'రియాలిటీ' సినిమాతో ఆయన దర్శకుడిగా కూడా విజయాన్ని అందుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## రామాయణలో మరో పవర్‌ఫుల్ పాత్రలో రణ్‌బీర్

భారతీయ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా చాలా సినిమాలు ఇప్పటికే అలరించాయి. ఈ క్రమంలో హిందీలో 'రామాయణ' చిత్రాన్ని నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. అయితే, ఇటీవల ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ మూవీ గురించి రణ్‌బీర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఇందులో తను ద్విపాత్రాభినయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ సంస్థ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై భారీ బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా ఈ సినిమాను రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. ఒక వేదికపై రణ్‌బీర్ మాట్లాడుతూ రామాయణ చిత్రంలో శ్రీరాముడి పాత్రతో పాటు పరశురాముడిగా కూడా నటిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడిగా కూడా నటించే ఛాన్స్ తనకు రావడం నిజంగానే అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒక నటుడిగా, హావభావాలతో పాటు ఆ పాత్రల వెనుక దాగిన ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకున్నానని తెలిపారు. రామాయణం గురించి పూర్తిగా తెలుసుకునేందుకు సుమారు ఏడాది పాటు సమయం కేటాయించానని ఆయన అన్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com